40 సం॥లుగా ప్రఖ్యాతిగాంచినవి!
నారసింహలేహ్యం — అపరిమితమైనకామ బలహీనతహరించి బలమును రక్తవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించును. డబ్బి 4.50
అతిక్షీణము గర్భవాయువు, మూలగడ్డ నొప్పి హార్నియా కాలవిరేచనము సాధారణ కష్టించినను. డబ్బి 1.75 — రాజపుష్పలేహ్యం
గంధకరసాయనం — ఉత్తమసద్గుణ తయారు నేయబడినది. రక్తమునందు అనేకజబ్బులపోగొట్టి కురుపులు, పొడలు, నవ్వులు, తీపు, గజ్జికాలింపును, సర్వచర్మరోగములు వగైరాను. డబ్బి 3.50
అన్నిటికి పోస్టేజి అదనము - పెద్ద క్యాటలాగు ఉచితము. పేరు చెప్పి పోస్టు పంపబడును.
వి.శి.స. అండుకో ఆయుర్వేద సమాజం
పెరిదేపి :: నెల్లూరుజిల్లా.

VISALAANDHRA Phone 6376 — ఉదయం — Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 40] విజయవాడ 21—5—1967 ఆదివారం [8 పేజీలు 15 పై.

అంబేద్కర్ ఆయుర్వేద ఫార్మసీ
సత్యధాతురసాయనం — రక్తవృద్ధి, బలము నేకూర్చు విశ్వమూలికా నవరసాయనం 40 రోజులకు రు: 20.00
కేవలమునకు నొక్క ఔషధం!
మూలకంఖి ఖదిరి సోగాడ్డులలో అద్వితీయమయిన ఔషధం నెలకు రు: 8.00 — అర్శోహారి
250 సత్ఫలప్రదమైన ఆయుర్వేద ఔషధములు లభించును
ఆంధ్రదేశమంతటా మాత్రాంపులు ఏజన్సీలు కలవు

హానోయ్‌లోని పౌర కేంద్రాలపై అమెరికా వేదారుణ అగ్నివర్షం

ఉత్తర వియత్నామ్‌పై దాడికి నాందిగా నిస్సైనిక మండలంలోకి అమెరికా సేనల ప్రవేశం

దేశవ్యాప్తంగా కేంద్ర ఉద్యోగుల ఆందోళన

కరువు భత్యం తదితర డిమాండ్ల సాధనకై పలుచోట్ల ప్రదర్శనలు, బహిరంగ సభలు

న్యూఢిల్లీ, మే 20

తమ న్యాయమైన కోర్కెలు అంగీకరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాపితంగా కేంద్రప్రభుత్వోద్యోగులు నేడు ప్రదర్శనలు జరిపి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసించారు.

ఢిల్లీలో 5 వేల మంది ఉద్యోగులు నిషేధాజ్ఞలు ధిక్కరించి ప్రదర్శన జరిపారు.

కేంద్ర సచివాలయం నుండి యితర కార్యాలయాల నుండి వారు పూర్తేగింపుగా బయలుదేరి నిరసనప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రదర్శన జరిగేముందు పోలీసులు హెచ్చరిక మాత్రం చేశారు, గాని జోక్యం చేసుకొని అడ్డగించలేదు.

ఆ తర్వాత జరిగిన బహిరంగ సభలో వక్తలు రెండవ వేతనాల కమిషన్ సూత్రం ప్రకారం కరువుభత్యం యివ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈడిమాండ్‌నుప్రభుత్వం ఉల్లంఘించిందని అన్నారు.

ఈ సంవత్సరం ఫిబ్రవరినాటికి జీవన వ్యయ సూచీలో పెరిగిన 10 పాయింట్ల ప్రాతిపదికపై కరువుభత్యం యివ్వనందుకు వక్తలు కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

దేశ వ్యాపితంగా ఈ నిరసన ప్రదర్శనలు జరుపవలసిందిగా కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య, తంతి - తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య, ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ పిలుపు నిచ్చాయి.

ప్రధానమైన ఈ బహిరంగసభలతోపాటు ఇతర ప్రభుత్వోద్యోగులు, తమ పనివేళలు అయిపోయిన తర్వాత, తమ తమ కార్యాలయాలముందు, వర్క్‌షాపులముందు సభలు జరిపారు. కరువు భత్యం సూత్రాన్ని ప్రభుత్వం అమలు పరిచేంతవరకు తమ ఆందోళన కొనసాగించబడుతుందని శపథం చేశారు.

తమ ఆందోళన సందర్భంగా అరెస్టు చేసిన పోలీసులను విడుదల చేయాలని బహిరంగసభలో వక్తలు డిమాండ్

(మిగతా 7 వ పేజీలో)

మద్రాసులోని బెంగాలీ సంస్థకు ఆకాశరామన్న లేఖలు

మద్రాసు, మే 20

కలకత్తాలోని దక్షిణ భారత వ్యతిరేక చర్యలను అరికట్టకపోతే ప్రతీకార చర్యలు తీసుకొనబడతాయని బెదిరిస్తూ మద్రాసులోని బెంగాలీ అసోసియేషన్‌కు ఆకాశరామన్న ఉత్తరాలు వచ్చాయి.

దక్షిణ భారతీయుని సంతకంతో మద్రాసు పోస్టు గుర్తులున్న ఒక ఉత్తరములో, ఈ విధంగా వుంది: "ఓ! బెంగాలీ సోదరులారా! తెలుగువారు యువకులు ఇక్కడకూడా పుట్టారని కలకత్తాలోని మీ సోదరులకు తెలియజేయండి." ఇదే విధమైన ఉత్తరాలు బెంగాలీ అసోసియేషన్‌కు చాలా వచ్చాయి.

మీరు మీ వారాల లోపుగా కలకత్తాలో వున్న దక్షిణ భారతీయులను వెళ్ళిపోవలసిందిగా ఆదేశిస్తు సర్వత్రా తెలియని కరపత్రాలు కొన్ని గతకాలంలో కలకత్తాలో అంటించబడ్డాయి. కలకత్తాలో నివసిస్తున్న దక్షిణ భారతీయులను వెళ్ళిపోవలసిందిగా ఆదేశించడం ప్రారంభమైంది.

జూన్ 23 న ఎ. ఐ. సి. సి.

న్యూఢిల్లీ, మే 20

అఖిలభారత కాంగ్రెస్ సంఘం జూన్ 23, 24 తేదీలలో ఢిల్లీలో సమావేశమవుతుందని, అవసరమైతే ఈ సమావేశం జూన్ 25 న కూడా కొనసాగవచ్చునని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ నాథ్ కటారియా నేడిక్కడ ప్రకటించారు.

భోపాల్‌లో 'ఘెరావ్'

భోపాల్, మే 20

ప్రభుత్వ రంగంలోని భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ ఆఫీసు భవనంచుట్టూ నిన్న సాయంత్రం కార్మికులు ఘెరావ్ జరిపారు. కార్మికుల సంగ్రామ సమితి నాయకత్వాన ఈ 'ఘెరావ్' మూడు గంటలపాటు సాగింది. కార్మికులు కరువుభత్యం పెంచాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

సంగ్రామ సమితి ఆదివారంనాడు సమాసమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది.

ముఖాముఖీ సన్నద్ధంగావున్న ఇజ్రాయిల్, అరబ్ సేనలు

టెల్ అవీవ్, మే 20

కల్లోలిత సరిహద్దులో గత 11 సంవత్సరాల నుండీ రక్షిగా వుంటున్న బహుళసేనలు తొలగటంతో నేడు ఈజిప్టు సరిహద్దులో ఇజ్రాయిల్, అరబ్ సేనలు ముఖాముఖి నిలబడి వున్నాయి.

ఈ ప్రాంతంలో ఇది రక్తపాతమూ లేనంతగా ఈజిప్టు సేనలు కేంద్రీకరించబడి వున్నాయని ఇజ్రాయిల్ వర్గాలు తెలుపుతున్నాయి.

సాయుధ శకటాలూ, విమానాలతో సహా అనేక డివిజన్ల ఈజిప్టు సైన్యం సరిహద్దుపై కేంద్రీకరించి వున్నదని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

1956 లో జరిగిన సూయజ్ సంక్షోభం నాటినుండి సినాయ్, గాజా సరిహద్దులో బహుళ సేనలు రక్షణగా వున్నాయి. బహుళ సేనల ఉపసంహరణతో కలగనున్న పరిణామాలను ఎదుర్కొనేందుకు ఇజ్రాయిల్ సన్నద్ధమవుతున్నది.

బహుళ సేనలన్ని తమ స్థానాలనుండి వైదొలగినట్లు ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి. భారీచేసిన స్థావరాలను ఈజిప్టు బలగాలు కేంద్రీకరించడంవల్ల ఇజ్రాయిల్ నౌకా రవాణాకు ప్రమాదం పేర్చడే అవకాశమున్నట్లు వార్తలందుతున్నాయి.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 20

ఈ రోజు విజయవాడలో ఉష్ణోగ్రత 118 గ్రేడు ఫారన్‌హీట్ వుంది

బ్యాంకులను జాతీయం చేయాలని ప్ర. సో. పార్టి

జాతీయ సమితి తీర్మానం

అక్టోబరు మహావిప్లవం 50 వార్షికోత్సవం సందర్భంలో సోవియట్ ప్రజలకు జేజేలు

బెంగుళూరు, మే 20

బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ సమితి నిన్న తీర్మానించింది

మూడురోజులపాటు ఇక్కడ సమావేశమైన ప్ర. సో. పార్టి జాతీయసమితి వర్తమాన పరిస్థితులపై చర్చించింది. ప్రధానమైన ప్ర. సో. పార్టి జాతీయసమితి నిన్నటితో ముగిసింది

(ఎజాతికా రచనలో స్థిరమైన సామాజిక, ఆర్థిక లక్ష్యం లేకపోవడంవల్లనూ, ఆర్థిక విధానాలను అమలుజరపటంలో పొరపాట్లవలనూ, దేశఆర్థికవ్యవస్థ సంక్షోభంలోపడిందని ఈ పరిస్థితి ఇలాగే మరికొంతకాలంపాటు కొనసాగితే, ఆర్థిక అరాజకత్వం తప్పదని ప్ర. సో. పార్టి ఆమోదించిన తీర్మానంలో హెచ్చరించారు.

ఆర్థిక సామాజిక విధానాలలో తీవ్రమైన మార్పులను, సోషలిస్టు పరివర్తనను కోరినా పోలీసు పహరాల నడుమ ఆర్థిక వ్యవస్థ కోలుకొనడం అసంభవమని తీర్మానంలో స్పష్టం చేశారు.

అమెరికా స్థితిలోగల దేశార్థిక వ్యవస్థను పక్కదిద్దాలంటే, వ్యవసాయ విధానాలకి ట్రైనింగ్‌లో ప్రాధాన్యం యివ్వాలనీ, సోషలిస్టు వ్యవసాయ విధానాన్ని అనుసరించాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

జాతీయ ఆహార విధానాన్ని మార్చాలనీ, గిట్టుబాటుధరలకోసం రైతులు పడిపోయేటట్లు వారిలోకి ఆర్థిక రంగంలో ఎనిక్ రంగాన్ని విస్తరించవలెనని ఈ తీర్మానంలో సూచించారు.

పెట్టుబడులపై లేవీ, వ్యయంపై పన్ను, కొంగుబట్టుల అమలును లాభదాయంగా ఎత్తివేయాలని ఆయనలో కోరారు

కంట్రోళ్ళను, లైసెన్సింగ్ ఎత్తివేస్తుచేయడంవల్ల ప్ర. సో. పార్టీ ప్రతిపాదనలన్నీ వ్యక్తం చేసింది.

కాంగ్రెసేతర ప్రభుత్వాలలో ప్రజా సోషలిస్టుపార్టీ చేరకూడదని మధ్యప్రదేశ్ ప్రతినిధి ప్రవేశపెట్టిన సవరణను జాతీయ సమితి అభ్యర్థిక ఓట్ల మెజారి

(మిగతా 7వ పేజీలో)

'ఇది అత్యంత ప్రమాదకరచర్య' అని సోవియట్ హెచ్చరిక

హాంకాంగ్, మే 19

హానోయ్ నగరంలోని విద్యుచ్ఛక్తి కేంద్రంమీద, నివాస గృహాలమీద దాడిచేయటానికి వెళ్ళిన అమెరికా విమానాలలో తొమ్మిదింటిని నిన్నటి రోజున ఉత్తర వియత్నాం భద్రతా దళాలు నేల కూల్చివేశాయి. హానోయ్ నగరంపై ఇటువంటిదాడి జరపటం ఇదే మొదలని అమెరికా సైనికశాఖ ప్రకటించింది

నగరం మధ్యలోనూ, శివార్లలోనూ ఉన్న నివాస ప్రాంతాలమీద అమెరికా విమానాలు అనేక దఫాలు ఈరోజు దాడి చేశాయని ఉత్తర వియత్నాం వార్తాసంస్థ ప్రకటించింది ఇంతవరకు ఏనాడూ ఎదుర్కొనని యుద్ధ క్లేశాలను హానోయ్ ప్రజలు ఈరోజు ఎదుర్కొన్నారనీ, రోజంతా, హానోయ్ పొలాలు అమెరికా విమానాల దాడినుండి రక్షణకుగాను కందరాలలో గడిపారని హంగరీ వార్తాసంస్థ తెలిపింది.

హానోయ్‌పై ఈ సైనిక దాడితోపాటు, ఉత్తర దక్షిణ వియత్నాంల మధ్య వున్న నిర్మిత్త మండలంలోకి అమెరికా, వైగాన్ సైన్యాలు ఈ రోజు పెద్ద ఎత్తున ప్రవేశించాయి.

ఈ రోజు మూలినవాటిలో కలిసి ఉత్తర వియత్నాంపై యిప్పటికి 1915 అమెరికన్ విమానాలు నేల కూలాయి. ఈ రోజుమాత్రం చాలామంది అమెరికా పైలెట్లు ఉత్తరవియత్నాం సైన్యాలకు ప్రాణాలతో పట్టుబడ్డారు. తగులబడిపోతున్న విమానంనుండి దూకి

(మిగతా 7వ పేజీలో)

రంగూన్‌లో తుఫాన్ బీభత్సం: లక్షకుటుంబాలకు నిలువనీడలేని స్థితి

పదినిండు ప్రాణాలు బలి

రంగూన్, మే 19

రంగూన్‌లో వంకవీంచిన భీకర తుఫాను పరిణామంగా నలుగురు పిల్లలతోసహా 10 మంది మరణించినట్లు 600 గ్రామాలలోని లక్షి కుటుంబాలకు నిలువనీడలేనట్లు నేటి రాత్రి రంగూన్‌కు అందిన తాజావార్తలు తెలుపుతున్నాయి.

12 మంది కాడ ఇంతవరకూ తెలియరాలేదు. రంగూన్‌కు పశ్చిమ దిశగా 120 మైళ్ళ దూరంవరకు ఈ నష్టం వాటిల్లింది.

తుఫాను బీభత్సం బుధవారం నుండి నిన్నటి నాయంత్రం వరకూ వున్నది. తుఫానుతోపాటు 60 మైళ్ళ వేగంతో గాలి వీచింది. చెట్లు పేళ్ళతోసహా పెకలింపబడ్డాయి. టెలికమ్యూనికేషన్, విద్యుచ్ఛక్తి సంబంధాలు తెగిపోయాయి. ఇండ్లు నేలకొరిగాయి.

టెలిఫోన్ వరదల మూడింటికాడ తెలియరాలేదు.

మలబార్ ప్రాంతపు దేవస్థానం బోర్డు

కాలికట్, మే 20

కేరళ రాష్ట్రంలోని మలబార్ ప్రాంతంలో గల దేవాలయాలన్నింటిని కలుపు పక్షులతోకూడిన దేవస్థానంబోర్డు ఆధీనంలోకి తేనున్నామని రాష్ట్రమంత్రి శ్రీ ఏ. అర్. మెనాన్ ప్రకటించారు.

కాపియన్‌ను క్లే అరెస్టు

వియత్నాం యుద్ధంలో సైనికుడుగా చేరనందుకు అమెరికా ఘాతుకం

సైగాన్, మే 19

వియత్నాంలో అమెరికా కొనసాగిస్తున్న దురాక్రమణయుద్ధంలో సైనికుడుగా చేరడానికి నిరాకరించిన ప్రపంచ మల్లయుద్ధ ఛాంపియన్ కాషియస్ క్లేను నిన్న ఇక్కడ అరెస్టు చేశారు

క్లే వైఖ్యంలో చేరడానికి నిరాకరించినందుకు అతనిపై అమెరికా ప్రభుత్వం అరెస్టు వారంటు జారీచేసింది. నేనిన్న ఇక్కడ సైగాన్ వీధిలో కాపలాకుపుకుంటూ వెడుతుండగా ఒక పోలీసు అధికారి అతనిని గుర్తించి అరెస్టు చేసినట్లు పోలీసు ప్రతినిధి ఒకరు చెప్పారు.

భారత సైన్యంపై పాక్ కాల్పులు

ఆఖ్నూర్ వద్ద భారత భూభాగంలోకి పాక్ సైన్యం చొరబాటు

న్యూఢిల్లీ, మే 19

భారత పాక్ సరిహద్దులోని ఆఖ్నూర్ సమీపంలో పాక్ బలగాలు యీ రోజు భారత భూభాగంలోకి సుమారు పదిమైళ్ళ వరకు చొచ్చుకువచ్చి భారత సైనికులపై కాల్పులు జరిపినట్లు అధికార ప్రకటన తెలుపుతోంది.

ఆఖ్నూర్ జమ్మూ పట్టణానికి 15 మైళ్ళ దూరంలో వుంది. భారత సైనికదళం ఎదురు కాల్పులు జరిపిందని భారత రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

ఉభయసేనల మధ్య ఫిరంగులతో కాల్పులు జరిగాయి.

ఈ సంఘటన గురించి చర్చించేందుకు ప్రాంతీయ కమాండర్ల సమావేశం జరగాలని పాక్ అధికారులు కోరారు.

సమావేశం నేటి సాయంత్రం జరగవలసివుంది. అయితే అందుకు సంబంధించిన వివరాలేమి యింత వరకు తెలియరాలేదు.

రాయిటర్ కథనం

రావల్పిండి, మే 19

భారత సైన్యమూ, సరిహద్దు భద్రతా దళాలు, కలిసి యీరోజు సియాల్‌కోటవద్ద సరిహద్దులను దాటి తమ భూభాగంలోకి ప్రవేశించి కాల్పులు జరిపాయని పాక్ ప్రభుత్వం నేడు అధికారరీత్యా ప్రకటించిందని రాయిటర్ వార్తాసంస్థ పేర్కొన్నది. తమ (పాకిస్తాన్) రేంజర్లు (సరిహద్దు పోలీసులు) భారతీయ సైనికులపై ఎదురు కాల్పులు జరిపారనీ, పోరాటం యింకా కొనసాగుతూనే వుందనీ యీ ప్రకటనలో తెలియజేశారు. ఘర్షణ జరిగిన ప్రాంతానికి పాక్ సైన్యాలను తరలించారని కూడా యీ ప్రకటనలో వుంది.

హైదరాబాద్‌లోని బీగం బజారులోని ఒక దుకాణంపై అధికారులు ఆకస్మిక దాడి జరిపి 42 బస్తాల వంటదారను స్వాధీనపర్చుకున్నారు.

ఆహారోత్పత్తి కార్పొరేషన్

ఏర్పాటుకు మద్రాసు ప్రభుత్వం యోచన

కోయంబత్తూర్, మే 19

అమెరికాలోని కార్పొరేషన్ పద్ధతిలోనే ఆహారోత్పత్తి కార్పొరేషన్ ఒక దానిని యేర్పాటుచేయాలని మద్రాసు ప్రభుత్వం గట్టిగా యోచిస్తున్నట్లు యిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ కార్పొరేషన్‌ద్వారా ఆహారోత్పత్తిని పెంచేందుకు నిధులను సమకూర్చాలనేది ప్రభుత్వయోచన.

క్షామనివారణకు రు 92 లక్షలు

రాజస్థాన్ ప్రభుత్వం కేటాయింపు

జైపూర్, మే 20

రాజస్థాన్ ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో క్షామనివారణ పనులకు 92 లక్షలు క్షామనివారణ కార్యక్రమాలకింద జోధ్పూర్ ఆటవీశాఖ ప్రణాళికా పనులకు మరి 70.50 లక్షలు కేటాయించింది.

కరువునివారణ పనులు కరువు ప్రాంతాల్లోని 1.25 లక్షల మందికి పనిని కల్పిస్తున్నది.

శ్రీ చావన్ గౌహతి పయనం

కలకత్తా, మే 20

కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ నేటి ఉదయం ఇక్కడ నుండి ప్రత్యేక విమానంలో గౌహతికి బయలుదేరారు.

అస్సాం మంత్రులు శ్రీ కె. సి. త్రిపాఠీ శ్రీ యం. యం. చౌదరి కేంద్ర పారిశ్రామిక ప్రణాళికల మంత్రి శ్రీ ఎఫ్. ఎ. అహ్మద్‌లు కూడ అదే విమానంలో బయలుదేరి వెళ్ళారు.

బిచ్చమెత్తుకొనే స్థితికి దేశాన్ని తెచ్చిన కాంగ్రెస్ విచ్ఛిత్తి

బీహారు ముఖ్యమంత్రి ప్రకటన

పాట్నా, మే 20

దేశంలోని అభివృద్ధి భాగంలో కాంగ్రెస్ విచ్ఛిన్నమై పోతున్నదని బీహారు ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

భారతీయ క్రాంతిదళ్ నిర్మాణం దేశంలో పార్టీల వర్గకృత పరిణామానికి దారితీస్తుందనీ, కేవలం మాజీ కాంగ్రెసు వాదులకు మాత్రమేకాదు ఇతరులకు కూడా భారతీయ క్రాంతిదళ్‌లో స్థానం వుందనీ ఆయన తెలిపారు.

వాహనశక్తంపైపు మొగ్గే మధ్యేమార్గ విధానాలను తమ పార్టి అనుసరిస్తుందని భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షులు శ్రీ మహామాయ ప్రసాద్‌నిన్న వివరించారు.

ఇరవైయేళ్ళ కాంగ్రెసు పాలన పరిణామంగా భారతదేశం ప్రపంచంలో నిమ్నమెట్టుకొనే స్థితికి చేరినదని. దశలోని కొద్దిమంది ధనికులు కుబేరులయ్యారని ఆశేష ప్రజానీకం మరింత దరిద్రులయ్యారని ఆయన విమర్శించారు.

కాంగ్రెసు సంస్థ విధానాలతో అసంతృప్తి చెందిన అనేకమంది కాంగ్రెసువాదులకు భారతీయ క్రాంతిదళ్ ప్రత్యామ్నాయ మార్గం చూపగలదని ఆయన అన్నారు.

చెరకు ధర హెచ్చింపు

జలంధర్, మే 20

చెరకు ధరకు పెంచుతూ పార్లమెంటు సమావేశంలో త్వరలో ప్రకటన చేస్తామని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. సి. నిందే ప్రకటించారు.

రాష్ట్రమంతటా ఆర్. టి. సి. కార్మికుల ప్రదర్శనలు

ఐకమత్యంతో, దృఢదీక్షతో సమ్మెను నిర్వహించమని నాయకుల ఉద్బోధ

హైదరాబాద్, మే 20

ఆర్. టి. సి కార్మికులు నిన్నటి రోజున రాష్ట్రమంతటా పెద్ద ఎత్తున ప్రదర్శనలు, సభలు జరిపారు. ఐకమత్యంతో, దృఢదీక్షతో 23 వ తేదీ అర్ధరాత్రి నుండి రాష్ట్ర వ్యాపితంగా సమ్మెను నిర్వహించమని నాయకులు ఉద్బోధించారు.

హైదరాబాద్‌లో సెంట్రల్ వర్క్‌షాప్ దగ్గరినుండి పెద్ద ప్రదర్శన బయలుదేరింది. ప్రధాన వీధులగుండా ప్రదర్శన సాగింది. ప్రదర్శన అనంతరం జరిగిన సభకు ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మఖ్దూం మొహియుద్దీన్ అధ్యక్షత వహించారు.

కార్పొరేషన్ మొండి వైఖరి ఆర్. టి. సి కార్మికుల నిరవధిక సమ్మెను దిగేటట్లు చేస్తున్నదని ఇందుకు పూర్తి బాధ్యత కార్పొరేషన్‌దే. ప్రభుత్వాధినేత హెచ్చరించారు.

30 శాతం తాత్కాలిక భృతి, డి. ఎ. సవరణతో కలపాలన్న న్యాయమైన డిమాండ్లను అక్షరాలా అంగీకరించాలని శ్రీ మఖ్దూం కోరారు.

సమ్మెను భగ్నపరచేందుకు ఉద్దేశ్యంతో తాత్కాలిక భృతి డిమాండ్‌ను వారి ప్రధాన డిమాండ్లకు సవరించిన ప్రభుత్వ చర్యను ఆయన ఖండించారు. ఈ సంవత్సరం జనవరిలో ప్రయోగాత్మకంగా సమ్మె పరిత నాటి కార్మికులకు తాత్కాలిక భృతి ఇవ్వనిరాకరించటం కోపదేయమన్నారు కార్మికులందరూ ఐకమత్యంతో నిలబడి 24 అర్ధరాత్రినుండి సమ్మెను కృతకృత్యంతో సాగించవలసి ఆయన అన్నారు.

తాత్కాలిక భృతి ఇచ్చేందుకు కార్పొరేషన్‌కు శక్తి లేదని అధికారుల వాదనను సంయుక్త కార్యాచరణ కమిటీ తప్పిన్నట్లు

(మిగతా 7 వ పేజీలో)

ప్రధానమంత్రి
కరువు సహాయనిధికి విరాళమివ్వండి
పండులు, దుస్తులు, డబ్బులలో నిలవచేసిన ఆహార పదార్థాలు మన్నగు వాటిని ఎప్పటికప్పుడు అవి గమ్యస్థానానికి ఉచితంగా విమానంలో రవాణా చేయబడుతాయి.
ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను రాష్ట్రాల రాజధాని నగరాలలోని ఇండియన్ ఏర్‌లైన్స్ ఆఫీసులందు తెలుసుకోవచ్చు. తపాలా, రైల్వే ఆదాయపుపన్ను, కస్టమ్సు విషయాలలో రియాయతీలుకూడా వుంటాయి.
ప్రధానమంత్రి కరువు సహాయక క్యాబినెట్ సెక్రటేరియట్, రాష్ట్రపతి భవన్, న్యూఢిల్లీ.

★ నవ భారతం ★

కార్మిక సమస్యలపట్ల కాంగ్రెసేతర ప్రభుత్వాల కొత్త దృక్పథం

ఉత్తర ప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీ ప్రభు నారాయణ్‌సింగ్ వివరణ

ఆగ్రా, మే 20

కాంగ్రెసేతర ప్రజాతంత్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను కొత్త దృక్పథంతో పరిష్కరించ గలవని ఉత్తర ప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీ ప్రభు నారాయణ్‌సింగ్ నిన్న ఇక్కడ ప్రకటించారు

దేశంలో చరిత్రలో మారినవని. దీనికి అనుగుణంగా పారిశ్రామికవేత్తలూ తమ ఎత్తుగడలు మార్చుకోవాలనీ వ్యవసాయ వృత్తిలోని కార్మికుల కోర్కెలను యజమానులు పరిశీలించి అంగీకరించాలనీ ఆయన పేర్కొన్నారు.

శ్రీ ప్రభునారాయణ్‌సింగ్ నిన్న లక్నోలో జరుగుతున్న కార్మిక సంఘాల కార్మికులతో సమావేశమై ఈ సమస్యలు చర్చించారు.

దోపిడీ ప్రాతిపదికపై నిర్మితమైన వ్యవస్థలు అనివార్యంగా తీవ్రమైన వాటి యజమానులు కార్మిక సంబంధాలు మారిపోవాలనీ వ్యవసాయ వృత్తిలోని కార్మికుల కోర్కెలు యజమానులు పరిశీలించి పరిష్కరించాలనీ ఆయన పేర్కొన్నారు. 'ఘెరావ్' ఉద్యమం వంటివి ప్రాతిపదిక లేనివనీ ఆయన అన్నారు.

ఎక్కువ జీతాలతో పెట్టుబడిదారులు ఇంకా పరిశ్రమలు నిర్వహించలేరనీ, కార్మిక సమస్యలు పరిష్కారానికి సామరస్యపూర్వక సంప్రదింపులు మార్గాన్వేషణకు కూడా

మునరాజకీయాలు

కమ్యూనిస్టు పార్టీపై కొన్ని వర్గాల అనుచిత విమర్శలు. నిందారోపణలు

ఎవ్వరూ ఊహించని వేగంతో ఒక్కొక్కప్పుడు సాంఘిక పరిణామాలు జరుగుతుంటాయి. ఈ పరిణామాల ప్రాధాన్యాన్ని గుర్తించేందుకు, నక్రమమైన సిద్ధాంత అవగాహనతోపాటు, ప్రజా హృదయ స్పందనల గ్రహించగల శక్తి కూడా వుండాలి.

ఈ రెండిటి జోడింపలేకపోతే, సిద్ధాంతమే పిడివాదమౌతుంది. ఘటనల గతిన్ని గ్రహించేయత్నం అటంకమౌతుంది.

దేశంలో వామపక్ష శక్తులలో కొన్ని ప్రస్తుతం ఇదే అవస్థలో ఉన్నాయి.

బ్లిట్జ్ లింక్, మెయిన్ స్ట్రీం లాటివారపత్రికలు సాధారణంగా వామపక్ష శక్తుల వాణిని ప్రతిబింబిస్తూ ఉంటాయి. కమ్యూనిస్టు ఉద్యమంలో పేరొందిన అతివాద పిడివాద అవగాహనను అతిగమించే కృషిలో, ఇంతకు ముందిని గణనీయమైన కృషికూడా జేశాయి. కాని ఇప్పుడు, కేంద్రంలో, కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వం నిరాదాన్ని కమ్యూనిస్టు పార్టీ చేస్తుండటం ఈ వర్గాలకు మింగుడు పడటం లేదు.

కమ్యూనిస్టుపార్టీ, అధికార తృషతో, అవకాశవాదంతో, మితవాద శక్తులతో సైతం చేతులు గలపటానికి సిద్ధపడుతున్నదంటూ ఈ పత్రికలు ఒక వాదనను అదే పనిగా ప్రచారం చేస్తున్నాయి.

రాష్ట్రపతి పదవికి శ్రీ కోకా సుబ్బారావు ఎన్నిక కాకపోవడం అదృష్టమని లేకపోతే, దేశంలో ఒక పెద్ద మితవాద తుట్ట జరిగి ఉండేదని 'బ్లిట్జ్ పత్రిక' వికాక్షేపికలు పెడుతున్నది.

అదే పత్రికలో ఢిల్లీ విలేకరి కేంద్రంలో అధికారానికి కమ్యూనిస్టు వార్త తహతహలాడుతున్నదని అందుకనే సంధ్యాంతర నినాదం పేరుతో కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వ నినాదం చేపట్టిందని అసహ్యం చేశాడు.

మెయిన్ స్ట్రీం పత్రికలో ఒక వ్యాఖ్యాత కమ్యూనిస్టుపార్టీ ధీర్యాన్ని వీలైనంత సానుభూతితో అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తూనే, కేంద్రంలో మితవాద మిశ్రమ మంత్రివర్గం ఏర్పడం ఖాయమని, ఆ ప్రయత్నాన్ని కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వ నినాదంద్వారా నివారించ యత్నించటం వృథా శ్రమఅని విన్యాసాన్ని వ్యక్తం చేశాడు.

నిందా ప్రచారం

లింక్ పత్రిక సంకోచ అనుగు ముందుకు వెళ్ళి, కలకత్తా జాతీయ సమితి తర్కాలను వక్రంగా చిత్రిస్తూ, కమ్యూనిస్టు పార్టీ ప్రస్తుతం తీసుకున్న నిర్ణయాన్ని తిరిగి అంతరంగిక సంక్షోభంలో పడనున్నట్లు జోస్యం ప్రారంభించింది.

మార్క్సిస్టు పార్టీలోని పిడివాద వర్గం, కమ్యూనిస్టుపార్టీపైనిరాధారణలు చేస్తున్నదో అనే ఆరోపణలను లింక్ పత్రిక చేస్తున్నది.

ఎట్టులలో సాగింపవలసిన ప్రజా ఉద్యమాల నిర్మాణాన్ని ప్రక్కకుపెట్టి, కేంద్రంలో రాజకీయ పదరంగానికి, కమ్యూనిస్టు పార్టీ విశేషప్రాధాన్య మిస్తున్నదని, పై అభయ వర్గాలు చేస్తున్న ఆరోపణలోని సారాంశం.

పిడివాదం కేవలం మార్క్సిస్టు పార్టీలో వారి గుత్త సొమ్ము కాదని ఈ వామపక్ష పత్రికలు నిరూపించదలచుకున్నట్లున్నది. కాకపోతే ఇటి నిందారోపణలకు పూనుకోవు.

జనరల్ ఎన్నికలద్వారా నిరూపణ జన అంశాలు కొన్ని ఉన్నాయి.

ఇరవయ్యేండ్ల కాంగ్రెసు పువ్వరిపాలన నేడు ప్రజాసీకం అనుభవిస్తున్న సకల అరిష్టాలకు మూలం. ఆ దుష్పరిపాలనను అంతంచేయడానికి ప్రజాసీకం దీక్షవహించి ఎనిమిది రాష్ట్రాలలో అత్యధికంగా నిర్ణయించింది. కాంగ్రెసును ఓడించడానికి ఏ రాష్ట్రంలో ఏ పార్టీ శక్తివంతంగా ఉంటే, ఆ పార్టీని చేక ఐక్యసంఘటనను, ప్రజాసీకం గెలిపించింది.

ఈ కాంగ్రెసు వ్యతిరేక ప్రాతిపదికపైనదే కావచ్చు. కాని ప్రజాతంత్ర స్వభావం కలది. నిర్దిష్ట కార్యక్రమానికి కట్టుబడినది కాకపోవచ్చు. కాని రాజకీయ, ఆర్థిక రంగాలలో గుత్తపోరాటాలకు వ్యతిరేకమైనది. పెట్టుబడిదారీ దోపిడీ తుప్పరిలాలపట్ల ప్రజాసీకం వెలిబుచ్చిన తీవ్రనిరసన ఇది.

ఎన్నికలతో ఈ కాంగ్రెసు వ్యతిరేకత మటుమాయమైపోలేదు. మణిగిపోలేదు. పోరాడు. కాంగ్రెసు ప్రభుత్వం ఇంతకాలం ఆర్థిక రంగంలో అనుసరిస్తూ వచ్చిన దుష్ట విధానాలు పరిణామక్రమం. ప్రజాతంత్ర ఆర్థిక విధానాలు అమలు జరిగేవరకూ, ఈ ప్రజాసంరంభం కొనసాగి తీరుతుంది.

ఈ ప్రాథమిక చైతన్యవాహినిని సక్రమ మార్గాన మళించుట తీసుకెళ్ళటం ఎలాగా అనేది వామపక్షపార్టీలు పరిష్కరించవలసిన సమస్య. కమ్యూనిస్టుపార్టీ ఈ సమస్యా పరిష్కారానికి నేడు పూనుకున్నది.

ప్రజా పోరాటాలు కొనసాగించడం పక్కప్రజా ఉద్యమాల నిర్మాణాలు, వామపక్ష ప్రజాతంత్రశక్తుల ఐక్యత, ఉభయ కమ్యూనిస్టుపార్టీల మధ్య సన్నిహిత కార్యాచరణ మొదలైన కర్తవ్యాలన్నింటినీ కమ్యూనిస్టు పార్టీ తన తీర్మానాలలో వేర్కొన్నది. ఈ కర్తవ్యాల నిర్వహణకు తన చర్యలను తీసుకొంటున్నది.

రాజకీయ శూన్యత

అయితే ఈ కర్తవ్యాలు నెరవేరేందుకు కాంగ్రెసు సంక్షోభం ప్రారంభం కావటం ద్వారా ఏర్పడిన శూన్యత అనాగే వేరు ఉండదు. వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత కేంద్రంలో సైతం కాంగ్రెసు తొలగింపగల ప్రత్యామ్నాయ శక్తిగా రూపొందేవరకూ, రాజకీయ పరిణామాలు ఆగిపోవు. అలా భావించటం ఆత్మవంచన.

మితవాద అభివృద్ధినిరోధక శక్తులు, జాతీయ మిశ్రమ సంతివర్గసమ, సమస్తుల ప్రభుత్వమనీ, అదీ కాకపోతే సైనికపాలన అనీ శరకరకాల వినాదాలతో ముందుకు సాగుతున్నాయి.

ఈ ఎన్నికల మితవాద అభివృద్ధి నిరోధక శక్తులకంటే ఎక్కువగానే వామపక్ష ప్రజాతంత్రశక్తులు బలపడ్డాయి.

కాగా మితవాద శక్తులకు అనేక రహస్య శక్తుల ప్రోత్సాహం ఉంది.

కాంగ్రెసులోనే బలియమైన ఒక వర్గం ఈనేక కాకపోతే రేపైనా, మితవాద మిశ్రమ ప్రభుత్వం తప్పదనే వోటిలో కృషి చేస్తున్నది. ఆర్థిక రంగంలో ప్రజల స్థానంలో ఉన్న గుత్త వర్గాలు ఇదే వాదనను ప్రచారం చేస్తున్నాయి. ఈ వర్గాల చేతులలో ఉన్న పత్రికలు, పై వాదనలను అనేకానేక యోజనాలలో ఆపోహాతులు, వెక్కజల్లుతున్నాయి. ప్రజాభిప్రాయాన్ని వక్రమార్గాన పెట్టటానికి ప్రయత్నిస్తున్నాయి. ఏమయినా పాలుగా ఉన్న సామర్థ్య పారబలను నమ్మించేవిధంగా ఈ దుష్ప్రచారం నిత్యమూ సాగుతున్నది.

మధ్యంతర నినాదం

ఇందులు ప్రతిగా, ఒక నినాదం, ఒక లక్ష్యం, ఒక మార్గం అవసరం.

కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వ స్థాపనా నినాదం అందుకే ఉద్దేశంవలసిన.

ఇటి ప్రభుత్వం. దేశాన్నెదుర్కొన్న తక్షణ సమస్యలను సమర్థవంతంగా, సంపూర్ణంగా పరిష్కరించలేదు నిజమే. అటి పరిష్కారం వామపక్ష ప్రజాతంత్రప్రభుత్వం ద్వారానే సాధ్యం. కాని అట్టి వామపక్ష ప్రభుత్వం ఏర్పడేలోగా, మధ్యంతర దశలో కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమప్రభుత్వ నినాదంద్వారానే, మితవాద అభివృద్ధి నిరోధకుల కుట్రలను ఓడించటం సాధ్యం. కాంగ్రెసు గుత్తాధికారాన్ని ఓడించిన ప్రజాసీకం యొక్క ప్రాథమిక వాంఛను అభిలాషను స్థాలిలో ఒక రూపం ఇవ్వటమూ సాధ్యం.

మితవాద పక్షాలు గానీ ఎంచదగిన పార్టీలకు మాత్రం ఇట్టి ప్రభుత్వంలో స్థానముండవచ్చునన్నట్లుగా కమ్యూనిస్టుపార్టీ తన నినాదాన్ని ఎందుకు రూపొందించిందో పలానా పార్టీలకు ఇందులో ప్రవేశార్హత లేదు అని ఎందుకు స్పష్టం చేయలేదు?

ఇదే ముఖ్య విషయం. ఈ ఎన్నికలలో గెలుపొందినమితవాదపార్టీల నిజస్వరూపాన్ని, ప్రజాసీకం ఇంకా పూర్తిగా గ్రహించవలసి వుంది. ఇవి స్వానుభవం ద్వారా మాత్రమే జరగగలదు. ఆదిలాల ద్వారా కాదు.

జనసంఘంలాంటి పార్టీలలో అనుచర వర్గం వత్తిడివల్ల, కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడాలనే ప్రజాసీకం యొక్క గాఢవాంఛ పరితంగానూ, కొన్నిపరిణామాలు ప్రారంభమైనాయి.

స్వేచ్ఛావ్యాపారం వంటి నినాదాలను, జాతీయీకరణ, పాక్షికంగా, మిశ్రమ ప్రభుత్వాలేర్పడినచోట, జనసంఘం ప్రక్కకు పెట్టక తప్పలేదు.

మొదట్లో జనసంఘటనసంతిమ రాలలో చేరరాదని భావించిన ప్ర. సో. పార్టీ తన వైఖరిని మార్చుకున్నది.

ఈ మార్పులు ఎవరి కాంక్షతో మారిన అవసరాలవం ఫలితంగా ఏర్పడి ఉన్నట్లు ఆలోచించటం. కాంగ్రెసు నాయకత్వానికి మామూలే కాని వామపక్ష పోరణులకు ప్రాతిపదికం వహిస్తున్నామనే వర్గాలు నైతం అవే నిందలను పునరుక్తం చేయటం నివారకరం.

స్పష్టమైన రాజకీయ అవగాహన లేని పక్షంలో తెలిసో తెలియకో పతనమౌతున్న కాంగ్రెసు అధికారాన్ని పునః స్థాపించేందుకే ఈ కోరణులు తోడ్పడతాయని గ్రహించవలసి ఉంది

మితవాద మిశ్రమం అనివార్యంకాదు

కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వ నినాదం ఆదరణార్హంకాదని, మితవాద మిశ్రమ ప్రభుత్వం రాకతప్పనిసరి కొందరు చేసే వాదన సరి కాదు.

మితవాద అభివృద్ధి నిరోధకశక్తుల బలాన్ని వాస్తవంగా కన్నా ఎక్కువగా అంచనా వేయటం, ప్రజాతంత్రశక్తుల బలాన్ని తక్కువగా అంచనా వేయటం చాలా కాలంగా పనిచేస్తోంది. దానివల్ల అన్ని వామపక్ష వాదులు చేస్తున్న ఒక పొరపాటు అవాస్తవాన్ని ఈ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి.

మితవాద మిశ్రమ ప్రభుత్వం, లేక నైతిక పరిపాలన ప్రసక్తం లేకపోలేదు. కాని ఆ ప్రయోగం జనరల్ ఎన్నికల తర్వాత అనివార్యమైందను కొనటం పొరపాటు. ఆ ప్రయోగాన్ని నివారించగల శక్తులే ఎక్కువగా బలం పుంజుకున్నాయి.

ఈ అవగాహనతోనే కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి తన రాజకీయ నినాదాన్ని రూపొందించింది.

ఈ నినాదంతోనే ప్రస్తుత పరిస్థితులపై పూర్తి అవగాహనం సాధ్యం అని మేము అనుకున్నాము. స్పష్టమౌతున్నది.

కాంగ్రెసేతర ప్రజాతంత్ర మంత్రి వర్గం, కమ్యూనిస్టు పార్టీ తన మొదట నా వర్గాలు అనునిత్యమూ ప్రకాశిత దర్శనాలు చేయబడుతున్నాయి. ఫలితంగా కేంద్ర ప్రభుత్వంపైతం క్షణక్షణమూ కొత్త సమస్యలను ఎదుర్కొనవలసి వస్తాంది.

పంజాబులోని డి. యం. కె. ప్రభుత్వం, రాష్ట్రంలోని నియ్యం ధరను తగించింది. కిలో నియ్యం ధర 1 యా 3 పైసలనుండి 81 పైసలైంది. ఈ లోటును పూర్వపల నిండిగా కేంద్రాన్ని కోరింది.

బర్మావంటి దేశాలనుండి నియ్యం దిగుమతి చేయమని అవకాశాన్ని ఇవ్వవలసిందిగా కేంద్రాన్ని కేరళ ప్రభుత్వం కోరుతున్నది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సైతం ధాన్య నేకరణ రేటును పెంచి, నియ్యం అమ్మకం ధరను మాత్రం పెంచకుండా, ఈ లోటు కేంద్రం భర్తీచాలని కోరుతున్నది.

పెరుగుతున్న ఘర్షణలు

కేంద్ర ప్రభుత్వం, ధరాభావం పేరుతో ఈ కోర్కెలన్నింటినీ తిరస్కరించే ప్రజల ఆగ్రహానికి గురి కావటమూ? లేక కొన్ని గుత్త వ్యతిరేక వర్గాల ద్వారా అవసరపు నిధుల నేకరణకు ప్రయత్నించడమా?

ఇదంటే సమస్యలు ఎదుర్కొంటున్న కొత్తే కాంగ్రెసుపార్టీలో సైతం తగాదాలు హెచ్చుతున్నాయి.

సాధారణ భీమా వ్యాపారాన్ని జాతీయం చేయాలని, బ్యాంకులపై సామాజిక నియంత్రణాన్ని స్థాపించాలని కాంగ్రెసు కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఇటీవలనే ఆమోదించింది. ఈ తీర్మానాన్ని అనుబంధరీతి జాగ్రత్తగా అని గుత్త వర్గాలు అన్నవే అంటోన ప్రారంభించాయి.

ఒందు నియ్యి, వెనుక గొయ్యి అనే పరిస్థితి కేంద్రప్రభుత్వం క్షణక్షణం ఎదుర్కొనవలసి వస్తున్నది

స్వతంత్రపార్టీతో కలసి మిశ్రమ ప్రభుత్వం స్థాపించాలనే వాదనను కాంగ్రెసు నాయకత్వం మొగ్గితే, మరొకవంతుండి కాంగ్రెసునుండి నిష్క్రమించటం భాయం. వామపక్ష భావాలు గలవారు ఇప్పటికే ఇంకా కాంగ్రెసులో ఉన్నారు వారు లోపల వుండి చేయగలిగిందేమీలేదు కాంగ్రెసుతో పాటు తాము అపకీర్తిపాలు కావటం తప్ప. కనుకనే కాంగ్రెసు నుండి నిష్క్రమించి కాంగ్రెసేతర ప్రజాతంత్రశక్తులతో చేతులు కలుపవలసిందిగా ఇట్టి శక్తులన్నిటికి కమ్యూనిస్టుపార్టీ పిలుపునిచ్చింది.

కొన్ని వామపక్ష వర్గాలు ఈ ఎన్నికల ప్రస్తుతానికి ఆమోదింపక పోవచ్చు. కాని వాస్తవ పరిస్థితులను నిష్పక్షపాతంగా ఆలోచించే మన స్తత్వానికి వాటి కట్టుబడి ఉన్నట్లయితే నేడు గాకపోతే రేపైనా, కమ్యూనిస్టుపార్టీ అవగాహనతో నైనా దని వారు అంగీకరించక తప్పదు.

కాగా ఇట్టి సరైన అవగాహన లేకుండా ఉండేందుకు ఉద్దేశపూర్వకంగా కొందరు కటుకథలను ప్రచారం చేస్తున్నారు.

ఉద్దేశపూర్వక దుష్ప్రచార

కమ్యూనిస్టులు చేపట్టిన నూతన విధానం, స్వతంత్రత్వ మన్నలతత్వాత జరిగినటు ఇందులు గణనీయంగా వ్యతిరేకత ఉన్నట్లు అసత్యాలను కల్పించి ప్రచారం చేస్తున్నారు.

ఈ నూతన నినాదం ద్వారా, ఏక రాజకీయాలను రూపొందించే దారి వదలనుకమ్యూనిస్టుపార్టీ చేపట్టింది, ఏ ఇతర వామపక్ష పార్టీకంటే హక్కా, ఈ విషయంలో మొదటిమాటు కాని వామపక్ష పోరణులకు అతిశయోక్తి కాదు. వాస్తవానికి, అలాంటిది, ఈ నినాదాన్ని చేపట్టడంద్వారా కమ్యూనిస్టుపార్టీ తన పొరపాటులోప్పుకొనట్లు 'లింక్' లాంటి పత్రికలలో కొందరు వ్యాఖ్యాతలు ఊహాగానాలుచేయటం, ఉద్దేశపూర్వకంగా కొందరిలోనైతా గందరగోళాన్ని కల్పించటానికి తప్ప మరేమీకాదు.

1962 తర్వాత గల అయిదేండ్లలో కమ్యూనిస్టుపార్టీ దేశరాజకీయాలలో అతి ప్రధానమైన పాత్రవహిస్తూ వచ్చింది.

చైనావాడి సంగర్షణలో వామపక్షాల అంతరాతీను పరిహరిస్తూనే తమ పాత్రోపయోగిస్తూ జాతిను ఆపదరాతీను కర్తవ్యాలను సక్రమంగా మలచించేవైపు పరిణామక్రమంగా చేయగలిగింది అని సమయంలో అభివృద్ధి నిరోధకశక్తులు పైకి లేచినవారు సైతం ఈ నాడు తమ పొరపాటును కొంతవరకు గుర్తించ గలుగుతున్నారు.

1962 నవంబరులో చైనా దాడితో ఒక కొత్త పరిస్థితి ఏర్పడ్డది. ఈ నాడు 1967 జనరల్ ఎన్నికల తర్వాతనూ దేశంలో ఒక కొత్త పరిస్థితి ఏర్పడ్డది. పాలకులు పడిపోవడ భావాలలో ఈ పరిస్థితి అర్థం చేసుకోవటం కాదు.

రాజకీయ పార్టులను, తమ తీర్మానాలలో అని పేర్కొనే లక్ష్యాలప్రాతిపదికపైమాత్రమే అంచనా గట్టటమనే పిడివాదం, నూతన పరిస్థితిని అర్థం చేసుకొనటానికి అడ్డుగా తయారౌతున్నది

మాటలద్వారా గాక, అవసరమైనట్టి ప్రజల పార్టీల నిజస్వరూపాన్ని అర్థం చేసుకుంటాం. అంతేకాదు, ప్రజలలో కొంత పురోగతికలి ఉన్న పార్టీలో, ప్రజా పతికి పరితంగా కొన్ని మార్పులు రావటమూ అసంభవంకాదు.

ఈ రెండు వాస్తవ అంశాలపై ఆధారపడి, కమ్యూనిస్టుపార్టీ తన మారిన నూతన విధానాన్ని రూపొందించింది.

ఈ విధానంతోనే ప్రస్తుత పరిస్థితులపై పూర్తి పెంపుదలం సాధ్యం అని మేము అనుకున్నాము. స్పష్టమౌతున్నది.

కాంగ్రెసేతర ప్రజాతంత్ర మంత్రి వర్గం, కమ్యూనిస్టుపార్టీ తన మారిన నూతన విధానం, అనునిత్యమూ ప్రకాశిత దర్శనాలు చేయబడుతున్నాయి. ఫలితంగా కేంద్ర ప్రభుత్వంపైతం క్షణక్షణమూ కొత్త సమస్యలను ఎదుర్కొనవలసి వస్తాంది.

పంజాబులోని డి. యం. కె. ప్రభుత్వం, రాష్ట్రంలోని నియ్యం ధరను తగించింది. కిలో నియ్యం ధర 1 యా 3 పైసలనుండి 81 పైసలైంది. ఈ లోటును పూర్వపల నిండిగా కేంద్రాన్ని కోరింది.

బర్మావంటి దేశాలనుండి నియ్యం దిగుమతి చేయమని అవకాశాన్ని ఇవ్వవలసిందిగా కేంద్రాన్ని కేరళ ప్రభుత్వం కోరుతున్నది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సైతం ధాన్య నేకరణ రేటును పెంచి, నియ్యం అమ్మకం ధరను మాత్రం పెంచకుండా, ఈ లోటు కేంద్రం భర్తీచాలని కోరుతున్నది.

పతనమౌతున్న కాంగ్రెసు

చోటేయ పదేపదే గుత్తవర్గాల వత్తిడుల నట్ల అవలంబించే చెఖరి కాంగ్రెసేతర ప్రజాతంత్ర మంత్రివర్గాల పట్ల, ప్రజా పోరాటాలపట్ల అవలంబించే వైఖరులపై అనునిత్యమూకాంగ్రెసుపార్టి సుస్థిరత ప్రశ్నార్థకంగా తయారౌతున్నది, అస్థిరత పెరుగుతున్నది

ప్రజా ఉద్యమాలు మిందుకు సాగినకొద్దీ ఈ దీరిక మరింత హెచ్చుతుంది. ఈ దీరికను, హెచ్చుచేసే ఉద్దేశంతోనే కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వ నినాదాన్ని కమ్యూనిస్టుపార్టి చేపట్టింది

దేశ రాజకీయాలలో కాంగ్రెసుపార్టీకంటె కాంగ్రెసేతర పార్టులు, శక్తులు, అధికారపాత్ర వహించే దశలో పనం ప్రవేశించాం, ఇని పెరుగుతున్న శక్తులు. కాంగ్రెసుపార్టి క్షీణిస్తున్న శక్తి.

ఈ అంశాన్ని కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తన తీర్మానంలో ఇలా పేర్కొన్నది

పెటుబడిదారీ అభివృద్ధి పంథా మొత్తంమీద సుస్థిరంగా కొనసాగే దశ అంతరించింది జాతీయ బూర్జువావర్గం ఒక్కటే గుత్త పరిపాలన సాగించే దశ అంతరించింది అభివృద్ధికర శక్తులను, అభివృద్ధినిరోధకశక్తులు సూటిగా సంఘర్షించే కొత్తదశ ఒకటి తలఎత్తింది అస్థిరమైన, అనిశ్చితమైన ఒక దశలో దేశం ప్రవేశించింది. ఆర్థిక, రాజకీయ సంక్షోభం ఎంత లోతైనదో ఎంత సర్వవ్యాపితమైనదో జనరల్ ఎన్నికలు నిరూపించాయి, కాంగ్రెసు పార్టీ విచ్ఛిన్నమై పతనమౌతున్నది బూర్జువా విధానాల సంక్షోభం. ప్రజాపోరాటాల తీవ్రత ఈ రెంటివల్ల పై పదిణామం జరుగుతున్నది ఈ విధంగా ఏర్పడే రాజకీయ శూన్యతను ఏశక్తులు ఆక్రమిస్తాయి? లోపోవు దశలో ఏ దిశగా దేశం ముందుకు సాగనున్నది అనే ప్రశ్న. నేడు జాతి నంతనూ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య"

దేశ రాజకీయ పరిణామాలన్నీ ఈ అవగాహన సరైనదని రోజురోజుకు నిరూపిస్తున్నాయి. అనేక కారణాలవల్ల ఈ అవగాహనను అర్థంచేసుకోలేని గుత్తవర్గ సమర్థక పత్రికలు గ్రహించగలవనటంలో సందేహంలేదు.

—బలరామమూర్తి

భద్రతా సంఘంలో వియత్నాం సమస్య పై చర్చ

అమెరికా యుద్ధ విస్తరణకు ముగుసు మాత్రమే

ఐ. రా. స. మే 18

బహాన భద్రతా సంఘంలో వియత్నాం సమస్యను చర్చకు తీసుకు రావానికి గల అవకాశాలను అమెరికా పరిశీలనలో ఉంచి వేస్తున్నట్లు తెలుస్తోందని ఏ. టీ. ఐ విలేకరి వ్రాస్తున్నాడు.

అమెరికా అనుసరిస్తున్న వియత్నాం యుద్ధ విస్తరణ చర్యలను అమెరికాలోని రాజకీయ పరిశీలకులందరూ తెగ్గడించినప్పటికీ, యుద్ధాన్ని విస్తరించడమే ఒక ముగుసుగా ఏని మోగించుకోవటానికి అమెరికా ప్రయత్నిస్తుందని తెలియజేశాడు.

ఆ సమస్యను భద్రతాసంఘంలో తీసుకువస్తే దాన్ని కొత్తమలుపు తిప్పటం చేసి ప్రవేశపెడతారని, అదిమామూలుగా వుండదని యిక్కడి పరిశీలకులనుకొన్నప్పటికీ ఏవిధంగా దాన్ని తారుమారు చేసేదీ వారు చెప్పలేకపోతున్నారు.

ఆ సమస్యపైన చర్చించాలని అమెరికా కోరినట్లయితే గత సంవత్సరం ఆ సమస్యపై చర్చ జరిగిన తీరులోనే యిప్పుడు కూడా వుంటుందని భద్రతా సంఘంలోని పౌర్వవర్గాలు తెలియజేస్తున్నాయి.

గుంటూరు జిల్లా యువజన రాజకీయ పాఠశాల

జూన్ 5 నుంచి 12 వరకు

గుంటూరు, మే 20

గుంటూరు జిల్లా యువజన రాజకీయ పాఠశాల గుంటూరు జాబూరా కేలపాడు గ్రామంలో జూన్ 5 నుంచి 12 వరకు జరుగుతుంది.

మార్క్సిజం అండ్ ఏ మిడ్ టర్మ్ పరిచయం, జాతీయోద్యమ చరిత్ర భారత దేశం నేడు నేపు నాటకరంగం రచన యువజనోద్యమం మూలసమస్యలు మొదలగు అంశాలపై శ్రీయుతులు నీలం రాజశేఖరరెడ్డి వేమురపల్లి శ్రీకృష్ణ, కంభంపాటి సత్యనారాయణ (సినియర్) పుట్టపర్తి చంద్రశేఖరరావు, దొడ్లి మంత శివరామకృష్ణ, మైత్రేయి, ఎస్. వెంకటేశ్వరరావు, జి. పి నారాయణరావు బోధిస్తారు.

ప్రతి రోజు డ్రిల్లు వుంటాంది. ప్రతి విద్యార్థి రోజుకి యారాయి బొన్నులు చెల్లించాలి.

పొగాకు ఉత్పత్తి దారుల మహాసభ

ఈ నెల 24 న చీలకలూరిపేటలో

చీలకలూరిపేట, మే 20

పొగాకు ఉత్పత్తిదారుల మహాసభ యీ నెల 24 శనివారం 3 గంటలకు చీలకలూరిపేటలో కోల్లా వెంకట నారాయణగారి గోదాంలో జరుగుతుంది.

(1) పొగాకు ఉత్పత్తిదారులు పెరిగిన నిష్పత్తిలో అమ్మకం ధర ఆదాయం పెరగాలి. (2) పొగాకు ఉత్పత్తి విక్రయాన్ని క్రమబద్ధం చేయడం; (3) పొగాకు కనీస ధరలు రైతువద్దనే నిర్ణయించడం, (4) రిజర్వు బ్యాంకు ద్వారా రైతులకు బుణాలు యివ్వడం. (5) పరిపుణ, మంచుకొద్దగు పేరన్ సామాజిక నరకపైన నరకలకు ఎకాలంలోపరిగిన సరవరాలు మీద్దట్టుమాపడం 6. వర్షంవల్ల తడిచి, చెడిన నాటు పొగాకు పైన ఎక్సైజ్ డ్యూటీ రద్దు చేయడం 7. ఎక్సైజ్ లెక్కల హడావుడిని ఉద్యోగులందగొండి తనాన్ని అరికట్టడం 8. ఈనాడు అమ్ముడుగాక నిల్వయున్న అన్నిరకాల పొగాకును ప్రభుత్వం కొనడం.

పీడికి సంబంధించిన సమస్యలను చర్చించి అందుకు తగిన కార్యక్రమాన్ని యీ మహాసభ నిర్ణయిస్తుందన్న దృష్ట్యాసు కేంద్రప్రభుత్వంవద్దకు రాయధారం పోవాల్సిన అవసరంవున్న దృష్ట్యా, రైతులందరూ మహాసభకు వారిని పంపవలసిందిగా మహాసభ నిర్వాహకులు తెలియజేస్తున్నారు.



సాంఘిక సంక్షేమ శాఖను రద్దు చేయకూడదని హైదరాబాద్‌లోని ఆ శాఖాలయం ఎదుట ఉద్యోగులు 18 వ తేదీన జరిపిన ప్రదర్శన

భద్రతా సంఘం సమావేశానికి కెనడా ప్రభుత్వ తాపత్రయం

మధ్యాసియా పరిస్థితి పరిశీలనకు ఉథాంట్ తరఫున పట్టుట?

న్యూయార్క్, మే 19

మధ్యాసియా పరిస్థితి, ఐ. రా. స బలగాల ఉపసంహరణ గురించి చర్చించడానికి, భద్రతాసంఘం సమావేశం జరపాలని కెనడా కోరుతున్నట్లు తెలుస్తోంది. అయితే యింకా స్పష్టంగా కెనడా అటువంటి విజ్ఞప్తిని అందజేయలేదు.

అమెరికా కోరికపై పలు కమ్యూనిస్టేతర దేశాల రాయబారులు ఈ రోజు అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గును కలుసుకున్నారు. ఈ సంప్రతింపులో భారతదేశం కూడా పాల్గొన్నది. కెనడా, డెన్మార్క్, ఫ్రాన్స్, ఇథోపియా, నైజీరియా, జపాన్ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయినవారిలో వున్నారు.

భద్రతాసంఘం సమావేశం జరపాలనే ప్రతిపాదనను కెనడా వారంభించింది. తొందరపాటు తగదని, పరిణామాలు వేచిచూడాలని భారత ప్రతినిధి అన్నారు.

ఈ సమావేశం అనంతరం గోల్డ్‌బర్గ్, సోవియట్, బల్గేరియా ప్రతినిధులు కలుసుకున్నారు.

తొలుతవర్గాలో ఎవరేమి అంటున్నా, ఈజిప్టు కోరికకు, పరిహస్తులనుండి బలాన్ని ఉపసంహరణకు ప్రత్యామ్నాయం ఏదీ కనిపించడంలేదని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

ఉథాంట్ నిర్ణయానికి వ్యతిరేకంగా జనరల్ అనెల్లిత్యాన్సంచేసే ప్రజ శక్తిలేదని పౌరవర్గాల వారంటున్నారు.

ఇజ్రాయిల్ దైపున ఐ. రా. స. దళాలను ఉంచే అవకాశం కూడా ఏదీలేదని వీరన్నారు.

ఈజిప్టు నుంచి, అంగ్లో - అమెరికన్, యిజ్రాయిల్ దురాక్రమణదారుల ఉపసంహరింపునకు సేనలు ఒక సారంగా ఐ. రా. స. దళాలు పంపిస్తేనే పునరుజ్జీవనం అవుతుందని తన భావాలలో ఐ. రా. స. దళాలు ఉండటానికి వీలులేదని ఇజ్రాయిల్ చెప్పింది.

అబువంతుగుడు ఈజిప్టు భూభాగంనుంచి ఐ.రా.స బలగాల ఉపసంహరణ గురించి ప్రస్తావించే హక్కు ఇజ్రాయిల్‌కు లేదని ఐ.రా.స వర్గాల వారన్నారు.

కెనడా సైనిక దళాలను ఉపసంహరించాడంటూ నాల్ మార్టిన్ చేసిన ప్రకటన పట్టి విలువలేనిదని వీరన్నారు. యుద్ధానికి కెనడాను పంపిన సైనికులు యుద్ధ విరమణ రేఖ వెంట అనవలేరని ఐ. రా. స వర్గాలు చెప్పాయి

ఉథాంట్ ఈజిప్టు సందర్శించే సూచన

మధ్యాసియా పరిస్థితిపై చర్చలు జరపటానికి ఐ. రా. స ప్రధాన కార్యదర్శి ఉథాంట్ త్వరలో ఈజిప్టు సందర్శించవచ్చునని పౌరవర్గాలవారు నేడు కన్పడి అన్నారు.

ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా ఈజిప్టు సుముద్ర ఏ పరిస్థితిలోనూ కాలుపెట్టదని నాజర్ ఐ. రా. స ప్రధాన కార్యదర్శికి హామీ యిచ్చాడు.

అరబ్ లీగ్ ప్రతినిధి ఆందోళన

1956 సూయజ్ సంక్షోభం కంటే మధ్యాసియాలో నేడు తీవ్ర సంక్షోభ పరిస్థితి ఏర్పడిందని ఢిల్లీలోని అరబ్ లీగ్ శాశ్వత ప్రతినిధి నేడొక సతికి గోష్ఠిలో అన్నాడు.

ఈజిప్టు సరిహద్దుల నుంచి ఐ. రా. స. దళాలు ఉపసంహరించబడకపోతే, పరిస్థితి ఈజిప్టు సహాయపడటం దుర్లభమవుతుందనీ ఆయన చెప్పాడు.

అరబ్ ప్రయోజనాల దృష్ట్యా, ఈజిప్టు నుంచి ఐ. రా. స. బలగాల ఉపసంహరణను కోరటం జరిగిందన్నాడు.

ఈజిప్ట్ సైనిక సమీకరణ

ఇజ్రాయిల్ సరిహద్దులవెంట ఈజిప్టు సైన్యాల సమీకరణ ఇంకా పెద్దఎత్తున కొనసాగుతోంది.

రిజర్వు సైనికులను రంగంలోకి కిందుతున్నారు.

యుద్ధానికి సన్నద్ధం కావలసిందిగా పత్రికలకు ప్రభుత్వం ఉపదేశించింది. పత్రికలు మత వ్యవహారాల కాక మత బోధకులకు సూచనలిచ్చింది.

రిజర్వు బలగాలను పిలుస్తూ తిగ్గి యివ్వకపోయినా సివిల్ సర్వీసులోని కొందరు యువకుల్ని ప్రభుత్వం బైస్థంలోకి తీసుకొంటున్నది.

ఈ రోజు వర్తకులు చూచినతర్వాత కైరోలోని దౌత్యవర్గాల్లో కలవరం అధికమైంది.

నిన్నటిదాకా కొందరు ఇదంతా బలప్రదర్

కమ్యూనిస్టుపంథానవైనదనిఎన్నికల ధృవీకరణ

జాతీయ సమితి కలకత్తా సమావేశ చర్చలు, నిర్ణయాలపై సమీక్ష

ఎన్నికల తరువాత మొట్టమొదటిసారిగా కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం ఏప్రిల్ ఆఖరివారంలో కలకత్తాలో జరిగింది. సమావేశం ముగిసినకోజా కలకత్తా పైదానంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో పార్టీ చైర్మన్ డాంగే "ధిల్లిచలో" అని ఉత్తేజకరమైన నినాదమిచ్చారు.

కాంగ్రెస్‌ను కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ అనే పార్టీ ప్రజాస్వామ్య రాజకీయ నినాదానికి కార్యరూపం ఇవ్వడానికై. దేశంలోనిఅన్ని వామపక్ష ప్రజాస్వామ్య శక్తులూ ఐక్యం కావాలనీ. ముఖ్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు పార్టీ ఐక్యావరణకు పూనుకోవాలనీ, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వర రావు సభలో పిలుపునిచ్చారు. ఈ రాజకీయ నినాదానికి, పిలుపుకి, పక్షం వచ్చిన సమర్థకులు ప్రజాస్వామ్యం హక్కుల ద్వారా నాలతో తమ ఆమోదం తెలియచేసారు. ఇదంతా ఎన్నికలలో వామపక్ష ప్రజాతంత్రశక్తులు శక్తివంతమైన విజయాలు సాధించిన వాతావరణాన్ని ప్రతిబింబించింది.

జాతీయ సమితి సమావేశంలో సభ్యుల ప్రసంగాలుకూడ సరళోత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఆచరణగమనా వ్యక్తంచేశాయి. ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ గణనీయమైన విజయాలు సాధించడమేకాదు. వాటా రాజకీయ ప్రతిష్ఠ ఇనుమడించింది. పార్టీ ఐక్యత మరింత పటిష్ఠమైంది.

విభేదాలు లేవనికాదు. అయితే. అవి దేన్ని ఏ మోతాదులో నొక్కి చెప్పాలనే సంగతిని గురించి ఉత్పన్నమయినవే. మొత్తంపై జాతీయసమితి, ఎన్నికల ఫలితాలను గురించిన అంచనాపైన, ఎన్నికల అనంతర కర్తవ్యాలపైన ఏకాభిప్రాయంలో నున్నదని ఎనిమిది రోజుల సమావేశం రుజువు చేసింది.

ఎన్నికల పోరాటమనే పరీక్షలో పార్టీ కార్యక్రమం, సంస్థాగతమైనవని రుజువయినందుకు జాతీయ సమితి సభ్యులు ఎంతో సంతోషించారు. సహజంగా యావత్పార్టీకి ఇది ఉత్తేజకరమైన విషయం.

అజండాలో వున్న ప్రధాన విషయాలు రెండు: ఒకటి నూతన సార్వత్రిక ఎన్నికలు. తదనంతర పరిస్థితి సమీక్ష, రెండు పార్టీ ప్రస్తుత కర్తవ్యాలు. ఎన్నికలపై దర్శనాత్మక రాజకీయ విషయాలపై పార్టీ ఐక్యతను పెంపొందించటం చేసింది.

ఎన్నికల ఫలితాలను అందనా వేయటం లోను, ఎన్నికల అనంతర పరిస్థితిని అవగాహన చేసుకోవడంలోను సమితి ఏకాభిప్రాయానికి వచ్చిన తరువాత కర్తవ్యాలను గురించి నిర్ణయాలకు రావడం కష్టమైన విషయం కాదు.

జాతీయ సమితి వాస్తవిక దృష్టితో, ఎన్నికల అనంతర పరిస్థితిలో పార్టీపై శ్రామిక ప్రజలపై పడిన గురుతర బాధ్యతలను గుర్తెరిగి, కర్తవ్యాలను రూపొందించింది.

దేశవ్యాప్త ప్రజాపోరాటాలలో, 1962-66 మధ్య కాలంలో వచ్చిన ప్రజాఉల్లాసలో పార్టీ గణనీయమైన పాత్ర వహించడం పార్టీ జీవితంలో చిన్న విషయం కాదు. ఈ పోరాటాలే, ఈ ప్రజా ఉల్లాసే లేకుండే ఎన్నికలలో కాంగ్రెస్ పతనంపై వుండేది కాదు.

పార్టీ నేడు అయిదు రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలలో భాగస్వామిగా వుండటం కాంగ్రెస్ దుష్పాలనకు వ్యతిరేకంగా పోరాటాలను నడపడంలో, అటువంటి పోరాటాలలో ప్రజలను ఐక్యం చేయటంలో పార్టీ నిర్వహించిన పాత్రే అందుకు కారణం.

నూతన బాధ్యతలు

అయిదు రాష్ట్రాలలో అధికారంలో వున్న పార్టీలలో తమ వాటాకూడా ఒకటి అనే విషయాన్నుకాక, ఈ నూతన బాధ్యతలన్నిటినీ పార్టీ ఎదుర్కోవలసిన క్షిష్టమైన, జటిలమైన సమస్యలను కూడ జాతీయసమితి గుర్తించుకొన్నది. ఈ సమస్యలు సహజంగా పార్టీ విజయాలకు, పార్టీ భావిపురోగమనానికి సంబంధించినవి.

భారత మహాజాతి ఉజ్జ్వల భవిష్యత్తును, దేశ వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాన్ని దృష్టిలో వుంచుకొని జాతీయసమితి ఎన్నికలను సమీక్షించింది. అయితే ప్రజాస్వామ్యంలో జాతీయసమితి, భవిష్యత్తులో కనిపిస్తున్న ప్రమాదాలను మరచిపోలేదు.

మంచీ, చెడూ

దేశ రాజకీయ జీవితంలోనుండి మంచీ చెడూ రెండినీ ఈ ఎన్నికల ఫలితాలు వ్యక్తం చేశాయన్న విషయాన్ని సమితి సంపూర్ణంగా గ్రహించింది. అయితే, మంచే - ప్రస్తుతం ఆవరణకు వచ్చినదీ. భవిష్యత్తులో ఆవరణకు రాగల అవకాశమున్నదీ. అంచేత కర్తవ్యనిర్దేశనమునుండి వుంటుందీ జాతీయ సమితి నిర్ధారణ చేసింది. ఇది సహజంగా సరియైన నిర్ధారణే అని పేర్కొనవలసిన అవసరం లేదు.

నాల్గవ సార్వత్రిక ఎన్నికలు అంతకు ముందు జరిగిన మూడు ఎన్నికలవలె గాక, దేశ రాజకీయ బలాన్ని మార్చివేసినవి. ఈ ఎన్నికలలో భారత నేషనల్ కాంగ్రెస్ పతనప్రారంభమయింది. కొత్త దశ ప్రారంభమయింది. అంటే ఏమిటి?

స్వాతంత్ర్యం తరువాత, 20 సంవత్సరాల పాటు కాంగ్రెస్ దేశమంతటా సుస్థిరమైన స్థానాలనుండి పెద్ద మెజారిటీతో కేంద్రంలో పరిపాలన సాగించింది. రాష్ట్రాలను దేశ లోను, పెద్దవాటిని తప్ప అన్ని రాష్ట్రాలలో ఈ 20 ఏళ్ళు కాంగ్రెస్ అధికారం చలాయించింది.

ఇది జాతీయ బూర్జువావర్గం యొక్క ఏకైక పాలన స్థిరత్వానికి, కొంతవరకు జాతీయోద్యమానికి నిర్దేశించిన స్థిరత్వానికి చిహ్నం.

అయితే ఈ ఇరవై సంవత్సరాలూ సజావుగా జరిగిపోలేదు. క్రమంగా తీవ్ర పోరాటానే వుంది; దాని దిశాకోసం లక్షలాది జనాలు బహిర్గత మవుతూ వస్తూవున్నాయి. పాలకవర్గ పార్టీ అయిన కాంగ్రెస్ క్షీణ ముఖం పడుతూనే వుందని మొదటి మూడు ఎన్నికలు తెలియజేస్తున్నాయి. అయితే ఈ క్షీణత ఇంకా పరిణామాత్మకం కాలేదు వుండింది

ఇప్పుడు నాల్గవ సార్వత్రిక ఎన్నికలు రాజకీయ పరిస్థితిలో గుణాత్మకమైన మార్పు వచ్చింది.

కాంగ్రెసు క్షీణముఖం పట్టిన విషయం 1951-52 ఎన్నికలలోనే కనిపించింది. ఇప్పుడా క్షీణ దశ విస్తారమైనదనుకున్నదంటే దేశంలోని 51 కోట్ల జనాభాలో 30 కోట్ల మంది నివసించే ఎనిమిది రాష్ట్రాలలో ఆ పార్టీ ఘోర పరాజయం పొందింది.

రాష్ట్రాలలో దాదాపు ఉత్తర భారతం కాంగ్రెస్ పాలనను నిరాకరించింది. దక్షిణంలో మద్రాసు, కేరళ రాష్ట్రాలు కాంగ్రెస్ పాలనను నిరాకరించాయి.

ఈ సందర్భంలో, పశ్చిమ బెంగాల్‌లో హిందీప్రాంతాలలో కాంగ్రెస్ ఎలుకుంటికి అధికారానికి కేంద్రాలయిన ఉత్తర ప్రదేశ్ బీహార్ రాష్ట్రాలనుగల ప్రాముఖ్యం మరువరాదు. ఒక్క ఉత్తర ప్రదేశ్‌లోనే 83 కోటుంది ప్రజలున్నారు.

ఇక కేంద్రంలో కాంగ్రెస్ 40 మంది సభ్యుల మెజారిటీతో దిగజారడం మూర్ఖాయకమ్యునిస్టులు పోరాటాలలో ప్రాణాలు పెట్టుకుని కాలం వెళ్ళబుచ్చుతూ వుంది.

కాంగ్రెస్ పైతికంగా, రాజకీయంగా ఇలా తన చరిత్రలో ఎన్నడూ పొందని పరాభవం పొందడానికి అనేక విషయాలు తోడ్పడ్డాయి, వీటిలో కొన్ని ప్రత్యేకంగా పేర్కొనడం అవసరం.

మూడవ సార్వత్రిక ఎన్నికల తరువాత కాంగ్రెస్‌పట్ల ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి పెరుగుతూ వచ్చింది. అయితే ఇప్పటికీ కాంగ్రెస్‌ను ఇంత పెద్దగా దెబ్బతీసి వుండదు.

ప్రజా ఉద్యమాలు

పరిస్థితిలో మార్పు తీసుకొని రావడానికి కారణభూతమైన ప్రధానాంశమేమంటే. ఇందుమీదుగు శ్రామిక ప్రజాసమితి సంఘటనా కార్యరంగంలోనికిదింపిన తీవ్ర ప్రజాఉద్యమాలపోరాటాలు. ఈ ప్రజాచైతన్యం, ప్రజా కార్యాచరణే కాంగ్రెస్ ఓటమికిపూర్వరంగాన్ని సిద్ధంచేశాయి.

కాంగ్రెస్‌తో పోటీచేసి గెల్చిన వారంతా ఈప్రజా పెల్లుపను పురస్కరించుకొని విజయం సాధించారే కాని, ఏ వివిధ పక్షీయాత తిరుగుబాటును ఆధారం చేసుకొని కాదు. కాంగ్రెస్ ఘోరపరాజయానికి కోహనం చేసిన మరో అంశం కాంగ్రెస్ దేశవ్యాప్తంగా విచ్ఛిన్నంకావడం. దీనిమూలంగా అనేక రాష్ట్రాలలో తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు వేరే కొత్త పార్టీలను ఏర్పరచుకొన్నారు. ఈ సందర్భంలో బంగ్లా కాంగ్రెస్ అవతరణ అన్నిటికన్నా ముఖ్యమైన సంఘటనగా పేర్కొనడం అవసరం.

పశ్చిమబెంగాల్, బీహారు, తదితరప్రాంతాలలో కాంగ్రెస్‌కు సంప్రదాయ నిస్తరాలవున్న బలమైన స్థానాలకు ఈ తిరుగుబాటులు మూలంగా ముక్కు చెక్కులయ్యాయి ఈ తిరుగుబాటులు ప్రజా ఉద్యమానికి కొంత ఊపూ, విస్తృతి ఇచ్చాయి. సంప్రదాయ సిద్ధమైన వామపక్ష ఉద్యమం పెనుకపున్న ప్రజలకు, కాంగ్రెసు పెనుకపున్న ప్రజలకు మధ్య కొత్త వంతెనలు నిర్మాణమయ్యాయి.

కొన్ని రాష్ట్రాలలో ఐక్య సంఘటనలు, మరికొన్నిచోటో వామక ఐక్య సంఘటనలు ఏర్పడటం మరికొన్నిచోటో ఎన్నికల సర్దుబాటులు జరగడం. ఇవన్నీ అనేక నిమోహక వర్గాలలో కాంగ్రెస్‌ను చిత్తుచేశాయి. ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే, కమ్యూనిస్టు మార్క్సిస్టు కమ్యూనిస్టు, సంయుక్త సోషలిస్టుపార్టీలు అఖిలభారత స్థాయిలో ఒకటి రెండు సీట్లు వచ్చి, పరస్పర పోటీలకు అవకాశం లేకుండా చేసివుంటే, అప్పుడే కాంగ్రెసు లోక్‌సభలో గూడా మెజారిటీకాకుండా నిరోధించి వుండేదని స్పష్టమవుతోంది.

అనైక్యత మూలంగాను, పరిణామంగా ఓట్లు చీలిపోవడంవల్లనూ ఎంతోమంది అవకాశం చేజారి పోయింది.

కాంగ్రెస్‌పై సమ్మెట్లపోట్లు

కాంగ్రెసు ముందెన్నడూలేనంతగా ఓట్లు తగ్గిపోవడమే కాకుండ బీహారులో కాంగ్రెసు పడిన ఓటు 33.12 శాతం మాత్రం కాంగ్రెస్ హేమా హేమీలు అనేకులు కాంగ్రెస్ అధ్యక్షులు యు. కె. పాటిల్ ముఖ్యమంత్రులు, మాజీముఖ్యమంత్రులు మంత్రులు నిత్తమోయారు.

ఇంతపెద్ద సమ్మెట్లపోట్లు తిన్నప్పటికి కాంగ్రెస్ దేశంలోని అన్ని రాజకీయ పార్టీల కన్నపెద్దదీ, దేశవ్యాప్తమైనదీ అనే విషయం అంగీకరించాలి.

కొన్నిప్రాంతాలలో, ఉదాహరణకు మధ్య ప్రదేశ్‌లో అది కొంత బలపడింది కూడ. బిహార్‌రాష్ట్ర, మైదానులలో దాని బలం కొద్దిగా మాత్రమే తగ్గింది. ఆంధ్రలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ వైఖరి మూలంగా ఉభయ కమ్యూనిస్టుపార్టీల మధ్య జరిగిన పరస్పర పోటీవల్ల కాంగ్రెస్ తన బలాన్ని నిలబెట్టుకోగలిగింది.

త్రిపురలో 31 స్థానాలలో 27 స్థానాలను గెల్చుకొన్నది.

వీటన్నిటిని మనం గుర్తుంచుకోవాలి. లేకుంటే, కాంగ్రెస్ ఇంకు మించు గతించి నట్లేననే అపోహ కలుగవచ్చు.

కాంగ్రెస్ పరాజయాలు ఏమి చూపిస్తున్నాయి? ప్రతిపక్ష శక్తులలో ఏవి బలపడ్డాయి? ఈ ప్రశ్నలు అనేక రాజకీయ వివరణలకును మరియు లాభాలకు, ప్యూడల్ వ్యవస్థ అవశేషాలు ఇంకా బలంగా వున్న వెనుకబడిన రాష్ట్రాలలో స్వతంత్రపార్టీ పైకివచ్చింది. ఉదాహరణకు గుజరాత్, రాజస్థాన్ ఒరిస్సా.

కాంగ్రెస్ వ్యతిరేకులైన ప్రజలు జనసంఘమును వాదించడం ఉత్తరప్రదేశ్, పంజాబ్, మధ్యప్రదేశ్, హర్యానాలలో స్పష్టంగా కనిపిస్తున్నవి. ఇక్కడ మతవాద వామపక్షపార్టీలు సరిగా నిర్మాణమై అసంతృప్తి ప్రజాసమీకరణను ఆకర్షించలేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం.

అంతేకాదు. మరో ముఖ్యమైన విషయం గుర్తుంచుకోకపోతే ఎన్నికల ఫలితాల రాజకీయ ప్రాముఖ్యాన్ని పరిగా అంచనా వేయలేము. అదేమిటంటే, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక, ప్రజాతంత్ర వ్యతిరేక విధానాలపై చేసిన తిరుగుబాటే ఈ ఎన్నికల ఫలితాలలో వ్యక్తమయింది. మతవాద ప్రతిపక్ష పార్టీలు చెప్పిన ప్రాంతాలలో కూడా ఇంతే జరిగింది.

ఉదాహరణకు గుజరాత్, రాజస్థాన్ వరిస్సాలలో మళ్ళీ మూడో సంస్థానాధీశుల పరిపాలనకోసమో లేక గుప్త పెట్టుబడిదారీ సామ్రాజ్య వాద అనుకూల విధానాలకోసమో ఓటు చేయలేదు.

ఎన్నికల ఫలితాలను ఒకవారి వెనుకటిగా చూచుకొంటే ఆమెరికా సామ్రాజ్యవాదులకు కాంగ్రెస్ లొంగుబాటుపైన ముఖ్యంగా, రూక నిలువ తగ్గింపుపైన, గుప్త పెట్టుబడిదారీ విధానాలపైన ప్రజలు ఈ ఎన్నికలలో తమ నిరసన తెలుపుతారనే విషయాన్ని గమనించక తప్పదు.

వాస్తవంలో ఎన్నికల ఫలితాలు మన దేశంపై అమెరికా రాజకీయంగా ఆర్థికంగా సాగిస్తున్నశక్తులకు పెనబెట్టు. సి.పి.ఎం.,480 సరిపరాలు, ఇతర రూపాలలో వచ్చే డాలర్ సహాయం సామ్రాజ్య వాదులకు దాసోహమనే వర్గాల పాలనకు, ముఖ్యంగా కాంగ్రెస్ గుత్తాధిపత్యాన్ని బలబెట్టు లేకపోతుంది,

ఈ ఎన్నికలు దేశాన్ని ముక్కు చెక్కులు చేస్తాయనే పాశ్చాత్య సామ్రాజ్యవాద నిపుణుల జ్యోస్యమూ అబద్ధమయింది.

అమెరికా పాలకులు అనిమానిలోని పెద్ద దేశాలలో ఒకటయిన భారత దేశంపై ఆశలు పెట్టుకొని మార్క్సు న్న దృష్ట్యా, ప్రజల సామ్రాజ్యవాద వ్యతిరేకతను సుస్పష్టం చేసిన ఈ ఎన్నికల ఫలితాలకు అంతర్జాతీయంగా గల ప్రాముఖ్యాన్నిగూడా గణనలోనికి తీసుకోవడం అవసరం.

జాతీయ ప్రజాస్వామ్యాలను అమెరికా సామ్రాజ్యవాదులు అణిచివేస్తూ, వారికి దాసోహమ్మనే ప్రభుత్వాన్ని ప్రజలు సహించరని యావత్ ప్రపంచానికి భారత ప్రజలు చాటారు. అమెరికా గూఢచారి సంస్థ, దాని తబ్బుసంయదు భారత దేశాన్ని అమెరికా సామ్రాజ్యవాదులకు, సామ్రాజ్యం చేయకూడదని ఎన్నికలు నిరూపించాయి. ఇవి భారతీయ నాల్గవ సార్వత్రిక ఎన్నికలకు అంతర్జాతీయంగా గల ప్రాముఖ్యం

అయితే మన ప్రజలు, వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు సాధించిన విజయాలను ప్రశంసిస్తూనే జనసంఘ్, స్వతంత్ర పార్టీల జనసమీకరణం మరువకపోవడం కలిగే ప్రమాదాన్ని జాతీయ సమితి తక్కువ అంచనా వేయలేదు.

గత మూడు ఎన్నికలలోను కాంగ్రెస్‌కు నష్టాలు చేయగల శక్తిగా ముందుకు వచ్చింది. వామపక్ష ప్రజాతంత్ర ప్రతిపక్షమే వీటిలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన అలంకరిస్తూవచ్చింది. ఈసారి ఎన్నికలలో ప్రజాతంత్ర ప్రతిపక్షమూ, మితవాద ప్రతిపక్షమూ కాంగ్రెస్‌ను నష్టాలు చేయడానికి ముందుకు వచ్చాయి ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ గుజరాత్: ఒరిస్సా మధ్యప్రదేశ్, హర్యానా మొదలగు రాష్ట్రాలలో స్వతంత్ర జనసంఘ్ పార్టీలు ఇతర పార్టీలకన్న చాలా వేగంగా అభివృద్ధిచెందాయి.

ఈపరిస్థితి కొనసాగితే మితవాద శక్తులు జాతీయస్థాయిలో ప్రజాతంత్ర ప్రతిపక్షాలను వెనక్కు నెట్టి అగ్రస్థానంవహించే ప్రమాదముంది.

అయితే పైన సూచించినట్లు ప్రజల మనోభావాలు వాంఛలు మితవాద విధానాలకు అనుకూలంకావు. పైపెచ్చు ప్రజాతంత్ర ఉద్యమానికే నేడు ప్రజాదరణ లభ్యం కాగలదు.

ఈ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ నెల్పిన ఓటులను జాతీయసమితి విపరీతార్థస్థితో పరిశీలించింది.

కమ్యూనిస్టుపార్టీ 24 సంవత్సరాల కితం చీలిపోయిన తరువాత జరిగిన మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలివి. కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికపరిణామం కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలలో పూర్తిగా దెబ్బతింటుందనీ, దాని విషయమేమ ఇక పట్టించుకో నవసరంలేదని అనేకులు అనుకున్నారు

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ చేస్తూ వచ్చిన ప్రచారం అందరికీ తెలుసు ఎన్నికలలో మన పార్టీ తుడిచిపెట్టుకు పోవటమో, కనీసం అటుమరో ఇటోవలసిమో తప్పదనీ ఐక్య కమ్యూనిస్టు ఉద్యమానికి తమ పార్టీ ఒక్కటే ఏకైక ప్రతిపక్షమం దుకు వస్తుందనీ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు ప్రచారంచేశారు. ఐక్య కమ్యూనిస్టు పార్టీ వెనుక వున్న ప్రజానీకంలో అత్యధిక సంఖ్యాకులు తమ పార్టీ వెనుకనే వున్నట్లు ఈ ఎన్నికలలో రుజువవుతుందని వారు చెప్పుకొన్నారు.

ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాలలో మన పార్టీని "తుడిచి పెట్టే" కార్యక్రమానికి వారు బహిరంగంగానే పూనుకొన్నారు. ఉత్తర ప్రదేశ్ లాంటి మరి కొన్ని రాష్ట్రాలలో వారు గెల్చి అవకాశాలు లేకపోయినా మన పార్టీ గెల్వకుండా పొచ్చ మయినదని చోటు మనకు పోటీ పెట్టారు.

కాబట్టి కమ్యూనిస్టు పార్టీ అటు కాంగ్రెసుతో పోరాడుతూ, ఇటు మార్క్సిస్టు పార్టీ దాడినుండి తన్ను తాను రక్షించుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

ప్రజాతంత్ర ప్రతిపక్షాలకు చెందిన ఏ పార్టీనీ దెబ్బతీయాలనే ఉద్దేశంతో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల రంగంలో దిగలేదు. పైపెచ్చు కాంగ్రెసును ఎదుర్కొని ఓడించడానికై ప్రజాతంత్ర ప్రతిపక్షాలన్నీ ఎన్నికల సంఘటన ఏర్పాటు చేయాలని జాతీయ సమితి పిలుపు ఇచ్చింది.

మార్క్సిస్టుపార్టీతోనో, లేక మరే వామపక్ష ప్రజాతంత్ర పార్టీతోనూ ఇలా బలాబలాలు తేల్చుకోవాలనేది మన పార్టీ పంథా కాదు. కాంగ్రెస్ గుత్తాధిపత్యాన్ని బలహీనపరచి బద్దలు చేయాలనే ప్రధానలక్ష్యంతో ఎన్నికలలో సమష్టిబలాన్నిమాత్రమే గట్టి. ఎన్నికలలో ఐక్యతను నిర్మించాలనేదే కమ్యూనిస్టు పార్టీ పంథా.

ప్రజలు వామపక్ష పార్టీలలో ఏవి బలపడినవో చూడాలని లేదు. అవన్నీ ఐక్యమై కాంగ్రెసును దెబ్బతీయగలసంయుక్త సంఘటన ఏర్పడాలని వారు కోరారు.

సీత, ఆమె మేనబావ కొడుకు రాము (హరనాథ్) ప్రేమించుకొన్నారు. రాము తండ్రి మంచివాడు కాదు పరమేశం అభిప్రాయం, అందువల్ల రాముతో ఏకోవం లేకున్నా ఆతనికి సీతనిప్పటం పరమేశానికి సుతరాం యిష్టంలేదు

అన్నదమ్ములైన అల్లుళ్ళాలైన పరంధామయ్య నన్యాయంలో కలిగాడు. అందువల్ల ఆ కుటుంబం పరమేశం యింటిలో తిష్ట వేసింది. ఎం. ఎ. పరీక్ష తప్పుతున్న రాముకు డబ్బు అవసరమైతే పరమేశం యివ్వ నిరాకరించాడు.

తనతల్లి నొప్పులను కుదువబెట్టి అప్పటికి సీతే ఆ డబ్బును సర్దింది.

ఒక బాకీదారిచ్చిన రు. 500 లను బంకమ్మ కొట్టేసింది. ఇంతలో సీతను కృతజ్ఞత తెలుపుమా రాము వ్రాసిన ఉత్తరాన్ని పరమేశానికి చూపు. ఆరాటి దొంగతనాన్ని యుక్తిగా సీత పైకి పంకజమ్మతోనేసేయ గలిగింది. ఫలితంగా పరమేశం రాము నుండి పిలిపించి వెళ్ళగొట్టాడు, ఒక అన్నుపాపను పుడిగొల్పి వారికి యింటిని కూడా లేకుండా చేయించాడు.

ఏదో కొద్దిపు స్థేచేసిందని పరమేశం దీనినాడా వ్రాయసిద్ధమయ్యాడు. కాని అతని స్నేహితుడు లాయరూ అయిన కైలాసం, ఎవరి గుణం ఎట్టిదో తెలుసు కొమ్మన్నాడు.

పరమేశం తర్క త్రమ వెళ్ళాడు. ఎవరి గుణం ఎట్టిదో, కృతజ్ఞులెవరో, కృతఘ్నులెవరో ఈ లోగా పరమేశం గుర్తిస్తాడు. చివరకు పంకజమ్మ పశ్చాత్తాపం పడుతుంది. అందరూ ఒకటి అవుతారు.

* * * *

కథ రెండవ భాగం నడకపై అభిప్రాయ మెట్టున్నా, తండ్రి కూతుళ్ళుగా రంగారావు, జమున అద్భుతంగా నటించారు. ఇంటినుండి సీతను వెళ్ళగొడే సమయంలో వారి నటన హృదయాన్నందించింది. తన మాటను కాదనింది గదా అన్న కోపము, పెంచిన ప్రేమ వల్ల జనించిన కాదన్నాయను రెండింటి గ్రి రంగారావు అద్భుతంగా మిశ్రమం చేశారు. వెళ్ళి పొమ్మంటూ క్రోధాన్ని, తత్తరపాటువల్ల, హృదయనంవల్ల పుత్రికా వాత్సల్యాన్ని ఆయనగాడ్యంలోకలిపినతీరు ప్రశంసనీయం

అలాగే కన్నీటివ్వాలా నిత్యభక్తిని, కృతనిశ్చయం ద్వారా ఆత్మ విశ్వాసాన్నిజమున కూడ అద్భుతంగా కలిపి పాడ గలిగింది. శ్రీగా విశేషించి సౌందర్యవతిగా ఆమెలో రెండు భావాలు అద్భుతం ఆర్ద్రవంతం

కథను నడపడంలో ముఖ్యంగా రౌరి అర్థమువరహస్థాయిలోపం రావంగా నడిపిన తీరు రంగారావు అనుభవానికి, విద్యావంతుడుగాగల్గతిభక్తునిదర్శనం,

తక్కినవారు కూడా తమ తమ పాత్రలను యథోచితంగా నటించారు, ముఖ్యంగా రాముకలిగా కొద్దిసేపు కనిపించిన శ్రీమతి అంజలీదేవి అనన్యంగా నటించింది.

పెంకిపిల్లగా రమాప్రభ, ప్యాషన్ గరల్‌గా మీనాకుమారి, "పుత్రశ్రేష్ఠుడు"గా రాజబాబులు హాస్యాన్నందించారు.

ప్రతి పాటకూడా శ్రీ దాశరథి రచనలో, శ్రీ టి. వి. రాజు సంగీత రచనలో చక్కగా వున్నాయి. "నవ్వని పువ్వే నవ్వింది." "తారంగం మాదాబాలు తారంగం" "బంగారు బొమ్మా: నీకమ్మా! పాటలు సుశీల ఘంటసాల గాత్రంలో కమ్మదనాన్నిపొందాయి.

'స్వాతంత్ర్యం' అనే మాటకు పెద్దార్థం లాగిన సుందరివంటి పెంకి అమ్మాయిలా, ఎదిపేలు కట్నంలాగిన భార్య అనుదేవ్ మోహన్‌లో లేదంటూ కొత్తత్తరు చేలు కావాలని ప్రాపులాడే చంద్రబాబు లాంటి అవాస్తవాలైన. తమకు తాము 'విద్యావంతులం' అని అనుకొనే నానికరకం విద్యార్థులను, భార్యలను, పిల్లలను అవసరమైన మేరకైనా అనుపుతో వుండక తీరా పుట్టిముంగినవస్తువు "జైశ్రీరాం" అనే మాటను పరంధామయ్య లాంటి తెలివితక్కువ భర్తలూగల. ఈ చిత్రం వినోదమయంలో అశాంతిమారి వద్దతిని పరోక్షంగా విమర్శిస్తుంది. కాబట్టి వినోదప్రియులకు లోటులేదు.

మొత్తంపైన కుటుంబ సమస్యలను సమర్థవంతగా చర్చించిన చిత్రం.

—యశోధర

నవతోత్తివారి "పట్టుకుంటే పదిపేలు"లో
చలం, జేమీ ఇందిర జేమి మల్లిక, భారతి మొదలగువారు

సినిమా

మద్రాసు చిత్రవిశేషాలు

దేవర్ కొత్తచిత్రం

మన తెలుగుచిత్ర ప్రేక్షకుల్లో డాక్యుమెంటరీ దర్శకుడుగా శ్రీ పేరులాచార్యకు ఎంతటి పేరున్నదో తమిళ ప్రేక్షకుల్లో శ్రీ దేవర్ అంతటి పేరు సంపాదించాడు విజయనూతాల నెరిగి ప్రేక్షకులను రంజింపజేసే పథంగా తమిళ చిత్రాలను నిర్మించడంలో శ్రీ దేవర్‌కు సాటి మరెవ్వరూలేరు. ఇటీవల మే 10 తేదీన వాహినీ స్టూడియో ఆరవ ఫ్లోర్‌లో వారి కొత్తచిత్రానికిగాను ప్రారంభోత్సవం జరిగింది ప్రారంభోత్సవానికి చిత్ర ప్రముఖులంతా విచ్చేశారు. ఈ చిత్రంలో కథానాయకగా నటించే మధురి జయలలితను పరిచయం చేశారు. ఇటీవల కాలంలో ఒక ముఖ్య పాత్రకుకూడా పోషిస్తున్నది ఈ పడుగుపు చిరపరిచితులైన మహిళలుకాక మరో ఇతర మహిళయిగా ఈ చిత్ర నిర్మాణంలో భాగం పంచుకున్నారు. వారు ఇద్దరు సుప్రసిద్ధ దర్శకులవతీ సుబ్బు. శ్రీ ఆదుర్తిసుబ్బారావు సతీసుబ్బి శ్రీ వి. మధుసూదనరావు సతీసుబ్బి ఇద్దరూ పరోక్షంగా ఉంటి ఈ చిత్ర నిర్మాణానికి తమ సహాయ సహకారములు నందిస్తున్నారు. పూర్తిగా అంతా మహిళలే దాధ్యతవహించే ఈ చిత్రం విజయవంతమైతే చిత్ర నిర్మాణంలో ఒక నూతన శకం ప్రారంభమవుతుంది!

రిపబ్లిక్ ప్రొడక్షన్స్

ఈ మధ్య వాహిని స్టూడియోలో శ్రీ సీతారాం దర్శకత్వంలో రిపబ్లిక్‌వారి "రక్త సింధూరం"తాలూకు నృత్యం నేత్రపర్వంగా చిత్రీకరింపబడింది. నృత్యదర్శకులు శ్రీ వెంకటి నృత్యం నృత్యించిన భంగిమలలో జింకపిల్లలా చెంగుచెంగున గంతులేస్తూ నర్తకిరాజశ్రీ కనించిన నృత్యమంది. మొలలో సిరుకటారిని బూని వెలలేని యౌవనగర్వంతో విలసిల్లే నాయకుడుగా శోభన్‌బాబు నటించారు. త్వరలో యీస్టిండియావారిద్వారా విడుదలకానున్న ఈ దేశభక్తి ప్రభోదాత్మక చిత్రంలో పద్మశ్రీ నాగయ్య, శోభన్ బాబు, బాలయ్య, రామకృష్ణ ప్రభాకరరెడ్డి, త్యాగరాజజగ్గారావు, రాజశ్రీ, గీతాంజలి, సూర్యకళ, విజయశ్రీ, శ్రీపతి పండరీబాయిలు ముఖ్య పాత్రధారులు ఆరుద్ర, శ్రీ శ్రీ సముద్రాల వ్రాసిన పాటలకు రాజేశ్వరరావు సంగీతకల్పన చేశారు. అట్లూరి శరత్‌బాబు పెండితెర నవలా రచన చేస్తున్నారు. కథా రచయిత, నిర్మాత, దర్శకుడు: శ్రీ సి. సీతారాం.

"సరస్వతీ శపథం"లో పద్మిని, హరనాథ్

సావిత్రిచిత్ర నిర్మాణం

చిత్రసీమలో మహిళలు కొందరుచేరి చిత్ర నిర్మాణంలో గొప్ప "ప్రయోగం" చేస్తున్నారు. అయిదుగురు మహిళలు సహకార పద్ధతిని ఒక చిత్ర నిర్మాణానిని పూనుకొన్నారు. ప్రముఖ రచయిత్రి శ్రీమతి డిప్పవేదుల విశాలాక్షి చిత్ర కథ మాటలు, పాటలు వగైరా రచన బాధ్యత అంతా నిర్వహించారు. పేరొన్ గాయకి శ్రీమతి పి. లీల సంగీత దర్శకత్వం వహిస్తున్న ప్రముఖ ఆంధ్రభినేత్రి శ్రీమతి సావిత్రి ఈ చిత్రానికి దర్శకత్వం వహించడమేగాక, యింపులో ఒక ముఖ్య పాత్రకుకూడా పోషిస్తున్నది ఈ పడుగుపు చిరపరిచితులైన మహిళలుకాక మరో ఇతర మహిళయిగా ఈ చిత్ర నిర్మాణంలో భాగం పంచుకున్నారు. వారు ఇద్దరు సుప్రసిద్ధ దర్శకులవతీ సుబ్బు. శ్రీ ఆదుర్తిసుబ్బారావు సతీసుబ్బి శ్రీ వి. మధుసూదనరావు సతీసుబ్బి ఇద్దరూ పరోక్షంగా ఉంటి ఈ చిత్ర నిర్మాణానికి తమ సహాయ సహకారములు నందిస్తున్నారు. పూర్తిగా అంతా మహిళలే దాధ్యతవహించే ఈ చిత్రం విజయవంతమైతే చిత్ర నిర్మాణంలో ఒక నూతన శకం ప్రారంభమవుతుంది!

రిపబ్లిక్ ప్రొడక్షన్స్

ఈ మధ్య వాహిని స్టూడియోలో శ్రీ సీతారాం దర్శకత్వంలో రిపబ్లిక్‌వారి "రక్త సింధూరం"తాలూకు నృత్యం నేత్రపర్వంగా చిత్రీకరింపబడింది. నృత్యదర్శకులు శ్రీ వెంకటి నృత్యం నృత్యించిన భంగిమలలో జింకపిల్లలా చెంగుచెంగున గంతులేస్తూ నర్తకిరాజశ్రీ కనించిన నృత్యమంది. మొలలో సిరుకటారిని బూని వెలలేని యౌవనగర్వంతో విలసిల్లే నాయకుడుగా శోభన్‌బాబు నటించారు. త్వరలో యీస్టిండియావారిద్వారా విడుదలకానున్న ఈ దేశభక్తి ప్రభోదాత్మక చిత్రంలో పద్మశ్రీ నాగయ్య, శోభన్ బాబు, బాలయ్య, రామకృష్ణ ప్రభాకరరెడ్డి, త్యాగరాజజగ్గారావు, రాజశ్రీ, గీతాంజలి, సూర్యకళ, విజయశ్రీ, శ్రీపతి పండరీబాయిలు ముఖ్య పాత్రధారులు ఆరుద్ర, శ్రీ శ్రీ సముద్రాల వ్రాసిన పాటలకు రాజేశ్వరరావు సంగీతకల్పన చేశారు. అట్లూరి శరత్‌బాబు పెండితెర నవలా రచన చేస్తున్నారు. కథా రచయిత, నిర్మాత, దర్శకుడు: శ్రీ సి. సీతారాం.

'శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న కథలో' నాయికానాయకులు గీతాంజలి, రాజశ్రీ

బీహార్ క్షామబాధితులకు 'శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న' సాయం

రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్ సంస్థాకం క్రింద నిర్మించిన "శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న" చిత్రాన్ని జూన్ 2 వ తేదీన 'ఆంధ్ర అంతటా విడుదల చేస్తున్నారు తమసంస్థవారు అన్ని ముఖ్య కేంద్రాలలోను "బీహార్ క్షామబాధితుల సహాయార్థం" ఉత్సవం ఆటను ప్రదర్శింపజేసి వచ్చిన పైకమును ఆంధ్రుల అభిమాన సినీ హాస్య నటుడు శ్రీ పద్మనాభం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిద్వారా సమర్పించ సంకల్పించారు.

అందువలన ఆంధ్రప్రజలు దయతో సహకరించవలసినదిగా శ్రీ పద్మనాభం, రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్, వాణీఫిలిం డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ విజ్ఞప్తి.

'కాంభోజరాజుకథ' దర్శకుని మార్పు

ప్రముఖ చిత్ర రచయిత, హాస్యగీతి కలను వ్రాయడంలో దిట్టఅయిన కోసరాజు రాఘవయ్య చౌదరి కొడుకు ధాసు ప్రసాద్ నిర్మాతగా తయారవుతున్న అనంతలక్ష్మి ప్రొడక్షన్స్‌వారి "కాంభోజరాజు కథ" చిత్రానికై దర్శకుని మార్పు జరిగింది గోగడ ఈ చిత్రం శ్రీ తిలక్ దర్శకత్వాన ఎనిమిదిగా పూర్తయింది. ప్రస్తుతం శ్రీ తిలక్ స్థానే శ్రీ కె. కామేశ్వరరావును దర్శకుడుగా నియమించారు. నిర్మాతలు. ఈ చిత్రంలో శోభన్‌బాబు, బాలయ్య, గుమ్మడి, రమణారెడ్డి, చలం, బాలకృష్ణ, రాజబాబు, అంజలీదేవి, రాజశ్రీ, యల్. విజయలక్ష్మి, వాణీ సూర్యకాంతం, పూర్యకళ, సవితాదేవి మున్నగువారు నటిస్తున్నారు. సంభాషణలు కీ॥శే॥ అట్లూరి పిచ్చేశ్వరరావు వ్రాశారు. ఈ చిత్రానికై ఈ మధ్యే శ్రీ టి. వి. రాజు సంగీత దర్శకత్వంలో కుమారి వసంత బెంగుళూరులత బృందంపాడిన ఒక కోరస్ పాటధ్వని ముద్రితమైంది.

"గొల్లభామ"లో దేవిక

త్వరలో రానున్న 'ప్రైవేటు మాస్టారు'

డి.బి.యస్. ఫిలిం స్వారి తాజాచిత్రం "ప్రయివేటుమాస్టారు" దాదాపు పూర్తి కావచ్చినది. ఈచిత్రం అతిత్వరలో త్రిపురల కానున్నది. గతనెలాఖరులో జరిగిన షూటింగ్‌లో కాంచన, రాజశ్రీ, సుకన్య పాల్గొన్నారు. ఈ చిత్రంలో రాజశ్రీ, కృష్ణ, శోభన్‌బాబు (అతిథి) చలం, గుమ్మడి, నాగయ్య, రేలంగి కాంచన, సుకన్య, విజయలలిత, పుష్పకుమారి, సురభి బాలసరస్వతి, అల్లురామలింగయ్య, రావి కొండలరావు, పేకేటి మొదలయినవారు నటిస్తున్నారు. కథ మాటలు: ముళ్ళపూడి వెంకటరమణ, పాటలు: ఆత్రేయ, ఆరుద్ర, సి. నారాయణరెడ్డి దాశరథి కళ: తోట; సంగీతం: కె. వి. మహాదేవన్; ఛాయ: రామకృష్ణ. దర్శకుడు: విశ్వనాథ్ నిర్మాత టి. వి. యస్. శాస్త్రి

'శ్రీ కృష్ణ మహిమ'

శ్రీ రంగా ఆండ్ చిత్రావళి వారు తయారు చేసిన "శ్రీ కృష్ణ మహిమ" ను ఆదివారం ఫిలింస్ ద్వారా ఆంధ్రలో ఈ నెలాఖరులో విడుదల చేయనున్నారు. కీ॥ శే॥ సి. యస్. ఆర్, కుచేలుడుగా, కాంతారావు శ్రీకృష్ణుడుగా ఎంతో విశిష్టతను చేకూర్చారు. దీని దర్శకుడు; శ్రీ సుబ్రహ్మణ్యం. మాటలు, పాటలు: అనిశెట్టి సంగీతం: లక్ష్మణ్ వేలూరి. కూర్పు: బి. గోపాలరావు. నిర్మాతలు: టి. ప్రహ్మానందరెడ్డి, కె. జె. మోహన్.

"ముళ్ళకిరీటము"లో
ప్రేమనజీర్, ఎల్. విజయలక్ష్మి.

ముళ్ళకిరీటం

ప్రపంచ ప్రసిద్ధక్రీస్తు జీవితం గురించిన ఈ చిత్రం, ఆయన పరిశుద్ధ జీవనాన్ని, నాటి రాజుల, యూదు మతాధ్యక్షుల కాలుష్య జీవనాన్ని, బైబిల్ గ్రంథ మాధారంగా, వివరిస్తుంది. ఆ సువార్త చిత్రమే అయినప్పటికీ తెలుగులో ఆదరయోగ్యమని గురించిన పూర్తి చిత్రము రావటం బహుశః ఇదే మొదలుకావచ్చు. ఇది అనువాద చిత్రమో అని సంశయం కలుగనంత తక్కువగా దీనిని తెలుగులోనికి అనువదించారు.

* * *

ఏసుమూడు రెండువేల సంవత్సరాలనాడు పాలస్తీనాలోని గలిలియా రాజ్యాన్ని రోమన్ చక్రవర్తుల సామంతుడుగా అంతిప్పాస్ పాలిస్తున్నాడు. అతడు తన అన్నభార్య హెరోద్యకు, ఆమెకూతురు సలోమీ(విజయలక్ష్మి)కి ఆశ్రయమిచ్చాడు. హెరోద్యమోహంలోపడిపోయిన రాజు అంతిప్పాస్, తన స్వంతరాణి మరియాను అంతఃపురం నుండి వెళ్ళగొట్టాడు. హెరోద్య ఆమె రహస్యసహాయుడు రామన్ అంతిప్పాస్ పతనానికి, రాజ్యస్థిరత్వానికి కుట్రలు పన్నుతుంటారు.

ఆలాంటి దశలో ఎవక్త యోహాన్ అనాటిరాజ కుటుంబాల, మతాధ్యక్షుల అవినీతి, నిరంకుశత్వాలను ప్రజలలో విమర్శిస్తుంటాడు. త్వరలో దేవదూత' అవతరించ గలడని 'బోధిస్తూ వుంటాడు.

పిమర్శకు గురియైన హెరోద్య చెప్పుడు మాటలను, ముఖ్యంగా, ఆమె వ్యామోహానికి బందీకుడయిన రాజు అంతిప్పాస్, యోహాన్ శిరస్సును నరికిస్తాడు.

ఆ సమయంలో ఏసుక్రీస్తు, తన బోధనల ద్వారా యూదు ప్రజలను మేల్కొలుపుతున్నాడు. ప్రజలలో ఆ సమయపట్ల అపారభక్తి గౌరవాలు ప్రబలుకుంటాయి. బోధలాలసులయిన రాజులు, పురోహితాధ్యక్షుల ఆగ్రహములను ఆయన ఖండించడంతో ఆ వర్గాల వారు ఆయనపై క్రోధం వహించారు. ఆయన మాటలకు లేనిపోని అపార్థాలను అపాదించారు. రాజరికవ్యవస్థపై ఆయన కుట్రపన్ని విప్లవాన్ని లేవదీయనున్నట్లూ. యూదులకు రాజుకావాలని ఆయన వాంఛిస్తున్నట్లూ తలోపించారు. ఆయన దైవద్రోహి, రాజద్రోహి అన్నారు. కాని నేరవిచారణ జరిపిన రోమన్ గవర్నర్ పిలాతును జీసస్‌లో మరణశిక్షపైనంతటి నేరమేదీ కోపలేదు. కాని జెరూసలెంప్రజలు, మతాధికారుల ఆగ్రహమైన ఒత్తిడివల్ల మరణదండన శిక్షపడించారు.

* * *

క్రీస్తును గురించిన కథే అయినప్పటికీ, ఆయన బోధనలు, ఆయన దర్శనలు, ప్రజల పైవాటి ప్రభావము గురించిన భాగాలకన్నా, అంతఃపురంలోని కుట్రలు, వాటిని మరియం తప్పించిన తీరు, రాజుల విలాసాలు, సలోమీ, ఆమె ప్రియుని విహారాలు మొదలయిన వాటికి ప్రాధాన్యమిచ్చినట్లు తోచింది. దీన్ని బట్టి నిర్మాతలు 'కమర్షియల్ లైన్'ను విస్మరించలేదని స్పష్టం. అయితే ఇవన్నీ పూర్తిగా అనవసరమని కాదు. అవి లేకుంటే ఆనాటి పాలస్తీనా పరిస్థితులు సుగ్రాహ్యం కావనేది నిజమే. కాని అవి కథలో ప్రముఖ స్థాన మాక్రమించాయన్నదే ఇప్పటిప్రశ్నం.

అయినప్పటికీ కథను దర్శకుడు ప్రశంసనీయంగా నడిపించారు.

ఉన్న మొత్తం తొమ్మిది పాటలలోనూ ఆత్రేయ వ్రాసిన నేపథ్య గీతం (జీసస్‌ను శిలువ వేయుటకు వధ్య స్థలానికి తీసుకవెళ్ళే దృశ్యము) ఎంతో అర్థవంతంగా వుంది.

"కర్మ ప్రపంచమా!
కరిగి పోవలదు!
ప్రభువు నీ కన్నీళ్ళు
దాపుటకై వచ్చెన్
అమ్మా! అమ్మా! అమ్మా!
నీ కనుల ఎదుటనే
ఈ కరుణ కోసం!
నీ కన్న బిడ్డకా
ఈ శిలువ మోత!"

—— యశోధర

నిర్మాణం: కోపే ఫిల్మ్స్
నిర్మాత: కె. దేవదాస్
దర్శకత్వం: పి. సుబ్రహ్మణ్యం
కథ: 'డైబిల్' నుండి
మాటలు: 'రాజ'
పాటలు: 'రాజ', ఆత్రేయ
సంగీతం: రాజేశ్వరరావు
కళ: కొచ్చిన్
నృత్యం: తంగప్ప
నేపథ్యగానం: సుశీల, జానకి, లత, రమణ, సుశీల (జూ) పి. బి. శ్రీనివాస్, మాధవపెద్ది, పిఠాపురం, సత్యారావు.
విడుదల: వాణీ
నటీనటు: ప్రేమనజీర్, ఎల్. విజయలక్ష్మి, శాంతి, తిరుమలశ్రీ, పంకజవల్లి, దత్తారాం, కుమారి, జి. కె. పిళ్ళై, మురళి, ఎస్. వి. పిళ్ళై, మొదలగువారు.

నిండుమనసులు

ఎన్.టి.ఆర్ దర్శకత్వంలో ఎన్.వి.యస్. ఫిలింస్‌వారు నిర్మిస్తున్న "నిండుమనసులు" సాంఘిక చిత్రం ఇప్పటికి అపరిశ్రు పూర్తయింది. దీనిలో ఎన్. టి. రామారావు, దేవకి ప్రధాన పాత్రలను నిర్వహిస్తున్నారు. ఆరు పాటలు రికార్డింగు జరిగింది. వాటిలో మూడు పాటలపై చిత్రీకరణ కూడ జరిగింది. సంగీత దర్శకుడు టి. వి. రాజు సమకూర్చిన బాణీలకు దాశరథి, సి. నారాయణరెడ్డి కొసరాజు పాటలు వ్రాయగా పి. సుశీల ఘంటసాల, విశాఖపురం, ఈశ్వరి ఆపాటలను పాడారు.

ఈ చిత్రంలో ఎల్. విజయలక్ష్మి, రాజనాల, వాణిశ్రీ, రాజబాబు, భూపాళ, సత్యనారాయణ మొదలగు వారుమూడాటిస్తున్నారు. సంభాషణలు పినిశెట్టి నిర్మాత జగన్నాథరావు.

పెళ్ళిరోజు

పూర్ణాచిత్రావారు "పెళ్ళిరోజు" అనే సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గత నెల 16 వ తేదీన వీనస్ స్టూడియోలో ఈ చిత్రం నిర్మాణం ప్రారంభించారు. రాజమండ్రి అప్పర థియేటర్ ప్రొపయిటర్ శ్రీ ఎ. సోమేశ్వరరావుస్విచ్ ఆన్ చేశారు. రాజమండ్రికి చెందిన ఎగ్జిబిటరు, ఈ చిత్రం నిర్మాత బర శ్రీ జూపూడి వెంకటేశ్వరరావు భావోద్వేగాలు

ఈ చిత్రంలో జమున, హరనాథ్, రేలంగి వెంకట్రావు, హేమలత జేబీ ఇందిర తదితరులు నటిస్తున్నారు.

దర్శకుడు మాదాపురం అప్పారావు. ఛాయ: సింగ్; సంగీతం: ఎమ్. యస్. శ్రీరామ్ కళ: రాజేంద్రకుమార్ పాట్సు: హరినారాయణ రచయిత; సహాధ్యక్షుడు నిర్మాతలు: శ్రీరామ్, కె. రాజేశ్వరరావు.

'మ్యారేజ్ ఇన్ ఇటాలియన్ స్టైల్'

"యస్టర్‌డే, టుడే, టుమారో" చిత్రం తర్వాత సోఫియాలారెన్, మార్సెలో మాస్ట్రోయానీతో కలసి నటించిన చిత్రమిది. అనుభవజ్ఞుడైన దర్శకుని చేతిలో బలమైన కథ కూడా దొరికితే ఆ చిత్రం ఎంత బాగా ప్రేక్షకుల మనసులకి ఎట్టేసి, అందరి మనసులను పుచ్చేసుకొంటుందో నిరూపించింది. శ్రీ అంటే కేవలం విలాస వస్తువు మాత్రమే కాదని, ఆమెకు మనసు, విద్యలయిన మమత కలదని ప్రదర్శించింది. అపరమైన నన్నివేశాలలో సైతం తాము నవ్వుతూ అందరినీ నవ్వించే నటనా నైపుణ్యాన ప్రదర్శించి, రక్తి కట్టించారు నాయికా నాయకులిద్దరూ, విక్టోరియా దిసికా దర్శకత్వంక్రింద రూపొందిన ఈ చిత్రాన్ని కార్లోపాంటి నిర్మించారు, మే 11 నుంచి ప్రదర్శన ఆనంద్ థియేటర్లో (70 ఎం. ఎం.) లో ప్రదర్శింపబడుతున్న ఈ చిత్రం త్వరలో ఆంధ్రదేశ మంతటా కూడా విడుదలకాగలదు.

"య

గాజానుండి ఐరాస సేన ఉపసంహరణ

ఆ ప్రాంతంలో పాలస్తీనా విముక్తి దళాల ప్రవేశానికి సైనికగవర్నర్ ఆదేశం

కైరో, మే 19

గాజా ప్రాంతంనుండి ఐ. రా. స సైనిక బలగాల ఉపసంహరణ ప్రారంభమైంది. ఈ బలగాలు ఉపసంహరించిన వెంటనే ఆప్రాంతాలలో పాలస్తీనా విముక్తిసైన్యం ప్రవేశించాలని గాజా సైనిక గవర్నరు ఆదేశించారు.

విప్లవ సైనిక దళాలతో కలిసి పాలస్తీనా మోదన సంఘటన బలగాలు ఈ ప్రాంతంలో ప్రవేశిస్తాయని గవర్నరు ప్రకటనలో పేర్కొనబడింది.

సినాయ్ ఎడారి ప్రాంతంలోకి ఐ. రా. స. బలగాల ప్రవేశాన్ని నిషేధిస్తూ ఐక్య అరబ్ రిపబ్లిక్ సైన్యాధిపతి ప్రకటించిన నిబంధన ఈ ప్రకటన వెలువడింది.

సినాయ్ ఎడారి పొడవునాగల 125 మైళ్ళ విభజన రేఖ పొడవునా ఐ. రా. స బలగాల స్థానంలో అరబ్ రిపబ్లిక్ బలగాలు ప్రవేశించాయని, ఐ.రా.స.బలగాలు గాజాప్రాంతాన్ని ఖాళీచేయడం ప్రారంభించాయని అల్‌అహ్రామ్ పత్రిక పేర్కొన్నది.

బ్రిటన్ అక్కసు

సినాయ్, గాజా ప్రాంతాలనుండి ఐ.రా.స బలగాల ఉపసంహరణకు ఐక్య అరబ్ రిపబ్లిక్ కోరినందుకు బ్రిటన్ విదేశాంగ మంత్రి జార్జిబ్రౌన్ నేడు లండన్‌లో ఖండించాడు, ఈ చర్య ఐ. రా. స. శాంతిదళాల కృషిని అపహాస్యం చేస్తున్నదని ఆయనన్నాడు. మధ్యప్రాచ్య సంక్షోభం మూలంగా బ్రౌన్ తన సోవియట్ పర్యటనను రద్దు చేసుకున్నాడు.

ఉథాంట్ ఆదేశం

ఐ. రా. స, మే 19

ఐక్య అరబ్ రిపబ్లిక్ కోరిన విధంగా గాజా ప్రాంతం, అరబ్ రిపబ్లిక్ సరిహద్దులనుండి ఐ. రా. స, బలగాలను ఉపసంహరించవలసిందిగా ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి నేడు మధ్య ప్రాచ్యంలోని ఐ. రా. స బలగాల అధిపతి మేజర్ జనరల్ ఇంద్రజిత్ రిఖేను ఆదేశించారు.

ఈ ప్రాంతంనుండి ఐ. రా. స బలగాలను తొలగించవలసిందిగానాజర్ నిన్న ఐరాస ప్రధాన కార్యదర్శిని కోరిన విషయం పాఠకులకు విదితమే.

దీనిపై ఆరుగంటల పాటు తీవ్రమైన సంప్రదింపులు జరిగిన పిమ్మట ఐరాస బలగాలను ఉపసంహరించే నిర్ణయాన్ని ఐ.రా.స బలగాల సలహామండలి ఉథాంట్ వెల్లడించారు.

ఈ సలహా మండలిని 1956 లో ఐ. రా. స సర్వసభ్య సమావేశం నియమించింది. అయితే అనేక ఏండ్లుగా ఈ సలహా మండలిని చేయడంలేదు.

ఈ బలగాల ఉపసంహరణకు ఉథాంట్ నిర్ణయించడానికిగానీ, లేదా వీటిని ఉపసంహరించమని అరబ్ రిపబ్లిక్ కోరడానికిగాని హక్కులేదనీ, ఈ శాంతి సైనిక బలగాలను నియమించిన ఐ. రా. స సర్వప్రతినిధి సభ మాత్రమే దీనికి సంబంధించి నిర్ణయం గైకొనాలని ఈ సలహా మండలిలోని కెనడా, తదితర పశ్చిమదేశాల అనుకూల వర్గాలవారు వాదించడానికి ప్రయత్నించారు.

కెనడా విదేశాంగమంత్రి వాల్ మార్టిన్ అడ్డుపాలో ప్రసంగిస్తూ ఇదే రీతిలో వాదించారు. ఒకవేళ ఉథాంట్ తన పైఖరిపై పట్టుబడితే పైదేశ అధ్యక్షుడు రిఖేను సంప్రదించడం లేదు అని కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి చవాన్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య అధికారాల పంపిణీని సద్దుబాటు చేయడానికి అనువైనంత వెసులుబాటుగానే మన రాజ్యాంగం వుంది. అయితే యింపోసం యిస్తున్నట్లో రాజ్యాంగాన్ని సవరించాలనే ప్రతిపాదన మాత్రం యేదీలేదు అని ఆయన అన్నారు.

నలుపు విలేకరులు వేసిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాలకూ, కేంద్రానికి మధ్య సంబంధాలు యిన్నటివరకూ, సాఫీగా, సామరస్య పూర్వకంగానే వున్నాయని అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల నుంచి తమకు పూర్తి సహకారం లభిస్తున్నదని శ్రీ చవాన్ చెప్పారు.

కేంద్ర గూఢచారిశాఖ నివేదికలు

కేంద్ర గూఢచారి శాఖ అధికారులు కాంగ్రెసేతర ప్రభుత్వాల గురించి చారం చారం ఫీలికి నివేదికలు పంపడం మానివేశారుగా అని ఒక విలేకరి ఆయనను ప్రశ్నించారు.

అందు కాయన "మీ సమాచారంతప్పు" అని జవాబిచ్చారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని వినియోగించే విషయంలో కేంద్రానికి కాంగ్రెసేతర ప్రభుత్వాలకూ మధ్య భేదాభిప్రాయం వుంది అని చెబుతూ, ఆయా పరిస్థితులను బట్టి వ్యవహరించే అధికారం ఉభయులూ వుంది అని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులూ వచ్చే అర్థరాత్రుల పూర్వాపరాలనుగురించి పోలీసు దర్యాప్తు విషయంలో ఒకే రకమైన నిబంధనలు చేస్తారా అని ఒక విలేకరి ప్రశ్నించారు. అందు కాయన సమాధానంగా అలాంటి యోచన యేదీలేదని చెప్పారు.

ఒక రాష్ట్ర ప్రభుత్వం పోలీసు దర్యాప్తు పద్ధతిని పూర్తిగా మార్చివేసింది గదా అన్న మరో ప్రశ్నకు శ్రీ చవాన్ జవాబులు అలాచేసే స్వేచ్ఛవుందనీ, అయితే కేంద్రప్రభుత్వానికి సంబంధించిన ఉద్యోగుల విషయంలో మాత్రం పాతపద్ధతే కొనసాగిస్తామని చెప్పారు.

సి. ఐ. ఏ. కార్యకలాపాలు

అమెరికా గూఢచారి శాఖ (సి. ఐ. ఏ) కార్య కలాపాల గురించి మరో విలేకరి ప్రశ్నించారు. అయితే శ్రీ చవాన్ లోగడ తాము పార్లమెంటులో చేసిన ప్రకటనను ఉటంకించి, ఎన్నికల్లో విదేశ ధనం యింత వరకు వినియోగ పడిందనే విషయం దర్యాప్తు జరపాలని లోక్‌సభ డిప్యూటీ స్పీకరు శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ కోరారు.

అధికారంగంలో అవసరమైనచోట నిధులను వాడటానికి బదులుగా కేవలం ఒక వర్గానికి మాత్రమే వాటిని తరచుగా ఇవ్వడం జరుగుతున్నదన్నారు.

జీవిత భీమా కార్పొరేషన్ బోర్డు అధ్యక్షుడైనప్పుడు అధిక భాగం గుత్త వ్యాపారులకు సంబంధించినవారు ఉండటమే ఇందుకు కారణమన్నారు.

శ్రీ ఖాడిల్కర్ నిన్నటిరోజున ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ ఈ విషయాలను చెప్పారు.

భీమా కార్పొరేషన్ జాతీయ కరణను ఆయన ఆహ్వానించారు.

అవసరమైతే రాష్ట్రాలకు యితోధిక అధికారాలు

కలకత్తా పత్రికా గోష్ఠిలో కేంద్ర హోం మంత్రి ప్రసంగం

కలకత్తా, మే 19

అవసరం ఏర్పడితే రాష్ట్రాలకు యితోధిక స్వయంపరిపాలనాధికారం కల్పించబడుతుంది. అయితే యిప్పుడే ఆ అవసరం ఏమీ కన్పించడం లేదు అని కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి చవాన్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య అధికారాల పంపిణీని సద్దుబాటు చేయడానికి అనువైనంత వెసులుబాటుగానే మన రాజ్యాంగం వుంది. అయితే యింపోసం యిస్తున్నట్లో రాజ్యాంగాన్ని సవరించాలనే ప్రతిపాదన మాత్రం యేదీలేదు అని ఆయన అన్నారు.

నలుపు విలేకరులు వేసిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాలకూ, కేంద్రానికి మధ్య సంబంధాలు యిన్నటివరకూ, సాఫీగా, సామరస్య పూర్వకంగానే వున్నాయని అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల నుంచి తమకు పూర్తి సహకారం లభిస్తున్నదని శ్రీ చవాన్ చెప్పారు.

కేంద్ర గూఢచారిశాఖ నివేదికలు

కేంద్ర గూఢచారి శాఖ అధికారులు కాంగ్రెసేతర ప్రభుత్వాల గురించి చారం చారం ఫీలికి నివేదికలు పంపడం మానివేశారుగా అని ఒక విలేకరి ఆయనను ప్రశ్నించారు.

అందు కాయన "మీ సమాచారంతప్పు" అని జవాబిచ్చారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని వినియోగించే విషయంలో కేంద్రానికి కాంగ్రెసేతర ప్రభుత్వాలకూ మధ్య భేదాభిప్రాయం వుంది అని చెబుతూ, ఆయా పరిస్థితులను బట్టి వ్యవహరించే అధికారం ఉభయులూ వుంది అని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులూ వచ్చే అర్థరాత్రుల పూర్వాపరాలనుగురించి పోలీసు దర్యాప్తు విషయంలో ఒకే రకమైన నిబంధనలు చేస్తారా అని ఒక విలేకరి ప్రశ్నించారు. అందు కాయన సమాధానంగా అలాంటి యోచన యేదీలేదని చెప్పారు.

ఒక రాష్ట్ర ప్రభుత్వం పోలీసు దర్యాప్తు పద్ధతిని పూర్తిగా మార్చివేసింది గదా అన్న మరో ప్రశ్నకు శ్రీ చవాన్ జవాబులు అలాచేసే స్వేచ్ఛవుందనీ, అయితే కేంద్రప్రభుత్వానికి సంబంధించిన ఉద్యోగుల విషయంలో మాత్రం పాతపద్ధతే కొనసాగిస్తామని చెప్పారు.

సి. ఐ. ఏ. కార్యకలాపాలు

అమెరికా గూఢచారి శాఖ (సి. ఐ. ఏ) కార్య కలాపాల గురించి మరో విలేకరి ప్రశ్నించారు. అయితే శ్రీ చవాన్ లోగడ తాము పార్లమెంటులో చేసిన ప్రకటనను ఉటంకించి, ఎన్నికల్లో విదేశ ధనం యింత వరకు వినియోగ పడిందనే విషయం దర్యాప్తు జరిపిస్తామన్నారు.

కొన్ని నిర్దిష్ట ప్రాంతాలలో తప్ప, మిగతా దేశమంతటా వచ్చే జూలై నుంచి అత్యవసర పరిస్థితి రద్దు చేయడం జరుగుతుంది అని హోం మంత్రి మరో విలేకరి ప్రశ్నకు జవాబిచ్చారు.

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘానికి శ్రీ ఫెర్నాండెజ్ సందేశం

బొంబాయి, మే 20

ఇటీవల పెదపల్లిపూడిలో జరిగిన ప్రదేశ్ వ్యవసాయకార్మిక మహాసభకు పార్లమెంటు సభ్యులు, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ జార్జిఫెర్నాండెజ్ పంపిన సందేశం పోస్టల్‌జాప్యం వల్ల ఆలస్యంగా అందింది.

వ్యవసాయ కార్మికమహాసభ విజయవంతంకావాలని, వ్యవసాయకార్మికసంఘం కృషి సఫలం కావాలని, శ్రీ ఫెర్నాండెజ్ తన సందేశంలో ఆకాంక్షించారు.

భారత్ అణ్వస్త్ర పరీక్షలు జరుప వచ్చునట

పాక్ మంత్రి ఆందోళన!

రావల్పిండి, మే 19

భారతదేశం అణ్వస్త్ర పరీక్షలు జరుపవచ్చునే పాకిస్తాన్ ఆందోళనను ఆస్కారం వుంది అని పాక్ రేడియో, సమాచార శాఖల మంత్రి ఖాజీ మహబూబీన్ యీ రోజు రహస్య జాతీయ శాసన సభలో చెప్పారు. భారతదేశం నిజానిజాలు సరించి ఖచ్చితమైన సమాచారం మన వద్ద లేదు. అయితే, భారతదేశం అణ్వస్త్రపాటవ పరీక్ష జరుపుతుందనే మన భయాందోళనకు ఆస్కారంలేకపోలేదు అనిఆయనఅన్నారు.

కేరళ విద్యుచ్ఛక్తి బోర్డులో అవినీతి

దర్యాప్తుకు కమిషన్ నియామకం

తిరువనంతపురం, మే 20

లోగడ కేరళవిద్యుచ్ఛక్తిబోర్డు, కాంట్రాక్టులను మంజూరు చేయడంలో అవినీతి వర్యలకు పాల్పడినట్లు ఆరోపణలను విచారించడానికి కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వం హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ కె. శంకరన్‌తో ఒక కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ మూడు నెలలో తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించవలసి వుంటుంది.

కేరళలో గోధుమ రేషన్ హెచ్చింపు

తిరువనంతపురం, మే 20

కేరళలో నియంత్రణ సరఫరా పరిస్థితి క్లిష్టంగా వున్నందున, గోధుమ రేషన్‌ను 90 గ్రాములనుంచి 180 గ్రాములకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసినదని అధికార ప్రతినిధి ఒకరు నిన్న ప్రకటించారు.

కలకత్తాలో కేంద్ర హోం మంత్రికి మెమొరాండం

కేంద్ర ప్రభుత్వోద్యోగులచే

కలకత్తా, మే 20

కేంద్ర ప్రభుత్వోద్యోగుల డి. ఎ. సమస్యపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకతను తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వోద్యోగుల, కార్మికులతరఫున ప్రతినిధి వర్గ మొకటి నిన్నటిరోజున ఇక్కడ హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్‌కు మెమొరాండమును సమర్పించింది.

అంతకుముందు ఉద్యోగుల పెద్ద సభ జరిగింది. డి. ఎ. పెంపుదల సమస్యపై కేంద్రం అనుసరిస్తున్న వైఖరిని విమర్శిస్తూ అనేకమంది ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రసంగించారు.

కేంద్ర ఉద్యోగుల ప్రదర్శనలు

(1వ పేజీ తరువాయి)

చేశారు.

వేతనాలు యెప్పటికప్పుడు సవరించాలనీ, జీవన నిర్వహణలు మెరుగుపరచాలన్న పోలీసుల డిమాండ్‌ను బలపరుస్తూ బహిరంగసభవద్ద నినాదాలు యిచ్చారు. "పోలీసులు, ప్రభుత్వోద్యోగులు సహోదరులే" అంటూ నినాదాలిచ్చారు.

హైద్రాబాద్‌లో వెయ్యిమంది ప్రదర్శన

హైదరాబాద్, మే 20

సికిందరాబాద్ ఫ్రైట్‌స్టేషన్ యెదుట వెయ్యిమంది కేంద్రప్రభుత్వ ఉద్యోగులు నేడు ప్రదర్శన జరిపారు. కరువుభత్యం పెంచడం ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా యీ ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనానంతరం బహిరంగసభ జరిగింది. సభలో కేంద్రప్రభుత్వోద్యోగుల సమన్వయ కమిటీ సర్కిల్ ఛీఫ్ సెక్రటరీ పుట్టపర్తి నారాయణరావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వోద్యోగుల జీవనస్థాయి దిగజారిపోతున్నదని ఆరోపించారు. ఆయనతో పాటు కేంద్రప్రభుత్వోద్యోగుల సమాఖ్య కన్వీనర్ శ్రీ యల్. యూనియన్ అధ్యక్షత వహించారు.

తమ డిమాండ్లు సత్వరం పరిష్కరించడానికి తాము పూర్తి సహకారం యివ్వగలమని అఖిల భారత సమాఖ్య కేంద్ర కార్యవర్గానికి హామీ యిస్తూ యీ బహిరంగ సభలో తీర్మానం ఆమోదించారు.

50 సంవత్సరాల తర్వాతనే, లేక 25 సంవత్సరాలు సర్వీసు అయిపోయిన తర్వాతనే, ఉద్యోగులను పనివీ విరమణ చేయించాలన్న ప్రభుత్వం సంకల్పించినట్లు ఆ ప్రయత్నాన్ని ఖండిస్తూ సభలో మరో తీర్మానం ఆమోదించారు.

బెంగుళూరులో

బెంగుళూరు, మే 20

1967 జనవరి 1 నుండి దాస్ కమిషన్ సిఫారసులను అమలు కరుపువిధం పెంచాలని నేడిక్కడ జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల బహిరంగసభలో తీర్మానించారు.

బాంబ్లే దుంపలో కరువుభత్యంలో కొంత భాగం చెల్లించాలన్న ప్రభుత్వ సంకల్పానికి వ్యతిరేకత తెలియచేస్తూ తీర్మానించింది.

జబల్‌పూర్‌లో 10 వేలమంది కార్మికుల ప్రదర్శన

జబల్‌పూర్, మే 20

కరువుభత్యం పెంచాలనీ, చౌకడిపోలలో రేషన్లు పూర్తిగా ఇవ్వాలనీ డిమాండ్ చేస్తూ జబల్‌పూర్‌లోని ప్రత్యేక వీధులగుండా కేంద్ర ప్రభుత్వోద్యోగులు నేడు పూరేగింపు జరిపి బహిరంగ సభ జరిపారు.

పూరేగింపులో, భారీయా, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, 500వ వర్క్‌షాపు తంతి తపాలాలకు చెందిన మొత్తం 10 వేలమందిపూరేగింపులో పాల్గొన్నారు. అఖిలభారత తంతి తపాలా (మూడవతరగతి నాలుగవ తరగతి) ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యం. డి. మిశ్రా అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

మధురైలో

మధురై, మే 20

అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ పిలుపును పురస్కరించుకొని దక్షిణరైల్వే మజదూర్ యూనియన్‌కు చెందిన మధురైశాఖ వారు నల్లబడ్జీలు ధరించి అఖిలభారతకరువు భత్య నిరసనదినాన్ని జరిపారు.

ప్రదర్శనా నంతరం. జరిగిన బహిరంగ సభలో ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ, ఏలాటి ఆలస్యం లేకుండా కరువుభత్యం కొత్తరేట్లను ఆమోదించాలని తెలిపారు.

నవభారతం

(1వ పేజీ తరువాయి)

ఆయన హామీ యిచ్చారు.

ఉత్తరప్రదేశ్‌లో లంచగొండులైన ఇంజనీర్లపై చర్య

నలుగురి సస్పెన్షన్

లక్నో, మే 20

గాంధీ ప్రాణేశుని చెందిన గోరఖ్‌పూర్ ఇరిగేషన్ విభాగంలో పనిచేస్తున్న ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును, ముగ్గురు అసిస్టెంట్ ఇంజనీర్లను లంచగొండితనం నేరాలపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

ఈ విషయాన్ని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ తంత్రేశ్వర్‌ప్రసాద్ ప్రకటించారు.

క్షామ పీడిత ప్రజలకు ఉచిత భోజన వసతి

లక్నో, మే 20

ఉత్తర ప్రదేశ్‌లోని మీర్జాపూర్ జిల్లాలో క్షామ పీడితులైన 55 వేల మంది ప్రజలకు ఉచిత భోజన వసతి కల్పించినట్లు అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

ఈ జిల్లాలో కరువు పనుల కేంద్రాలను రెట్టింపు చేశామని ఆ ప్రతినిధి వివరించారు.

చౌక ధరకు భోజనం

ఉచిత భోజన వసతికి తోడు జిల్లాలోని పురికొన్ని ప్రాంతాలలో ఇరవై పైసలకు భోజనం సరఫరాచేసే ఏర్పాట్లు చేశామని ఆ ప్రతినిధి వెల్లడించారు.

మంచినీటికొరత ఏర్పడిన 235 గ్రామాలకు మంచినీటిని సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు. 45 గ్రామాలకు మంచి నీటిని సరఫరాచేసే నిమిత్తం 114 కిలోమీటర్ల పైపులైను వేశామని ఆయనఅన్నారు.

లేబర్ కమిషనర్ అమానుష ప్రవర్తన: మంత్రి మండలింపు

ఆగ్రాలోని అసిస్టెంటు లేబర్ కమిషనర్ తన హ్యూన్‌ను రిజిస్ట్రేషనుగా ఉపయోగించినందుకు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ ప్రభు నారాయణ్ సింగ్ ఆ అధికారిని తీవ్రంగా మందలించారు. మంత్రి అకస్మాత్తుగా బాలేశ్వర్ లేబర్ కాలనీని సందర్శించారు.

అసిస్టెంట్ లేబర్ కమిషనర్ తన హ్యూన్‌ను రిజిస్ట్రేషనుగా ఉపయోగించాడని, ఆ హ్యూన్ మయ హ్యూనికి గురైయిన్నట్టికీ ఆ వ్యాధితో బాధపడుతున్నాడని ఆ కాలనీలోని వారు మంత్రిపిర్యాదుచేశారు.

మంత్రి లేబర్ కమిషనర్‌ను పిలిచి ఇది నిజమేనా అని ప్రశ్నించగా, ఆ అధికారి నిజమేనని ఒప్పుకొన్నాడు. సదరు అధికారిలో సభ్యత్వపు పద్ధతి వర్గాల హక్కులరక్షణకు నియమించవలసిన లేబర్ కమిషనర్‌ను ఇంత అమానుషంగా ప్రవర్తించడం తగదని మంత్రి మండలింపు ఉద్యోగులు పెద్ద సభను జరిపారు. డి. ఎ. పెంపుదల సమస్యపై కేంద్రం అనుసరిస్తున్న వైఖరిని విమర్శిస్తూ అనేకమంది ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రసంగించారు.

హనోయ్‌పై అమెరికా అగ్నివర్షం

(1వ పేజీ తరువాయి)

తీవ్రంగా గాయపడిన ఒక అమెరికన్ పైలట్‌ను హనోయ్‌లో చేర్చారని టాస్ విలేకరి తెలుపుతున్నాడు.

రాయబారకార్యాలయాలమీద అగ్నివర్షం

తత్రోజు ఉదయందాడిచేసిన అమెరికా విమానాలు ఒకటి హనోయ్‌లోని విదేశీ రాయబార కార్యాలయాలుండే ప్రాంతంమీద కూడా రాకెట్లు ప్రయోగించిందని ప్రాగ్వార్తన్నాయి.

హనోయ్‌కి దక్షిణంగా వున్న ట్రానిక్, బారకోల మీద అమెరికా నౌకా దళానికి చెందిన విమానాలు అగ్నివర్షం కురుస్తాయి.

ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ 77 వ జన్మదినోత్సవ సందర్భంలో అమెరికా ఈ దాడుల జరిపింది.

నిజానికి విమానాలు హనోయ్‌నగరంపై కూలిపోతుండే. ముందు ఆ తరువాత వచ్చే దుష్ఫలితాలు పైలెట్లు పారాచూట్ సాయంతో దూకడం టాస్ విలేకరి తెలిపారు. రెండు దాడుల్లో 9 విమానాలు కూలిపోయాయని అన్నాడు.

హనోయ్‌పై తమ విమానాలు జరిపిన దాడుల సందర్భంలో 8 ఉత్తర వియత్నాం మిగ్‌లు కూల్చివేయబడినవని పైలట్ లు అమెరికా ప్రతినిధి చెప్పాయి. తమవిమానాలకు సంభవించిన నష్టాల గురించి వివరించలేదు.

నివాసభవనాలు ధ్వంసం: భయంకర దృశ్యం:

అమెరికా దాడులవల్ల 20 నివాస భవనాలు ధ్వంసమయినాయని టాస్ తెలిపింది. కూలిన అమెరికావిమానాలు తగలబడుతూ కూలిన విరిగిన ఒక్రవక్క పెద్ద పెద్దనివాస భవనాలు బాంబులు, రాకెట్ల దెబ్బకు పేకమేడల్లా కూలిపోతూ మరో వక్క, హనోయ్‌నగరానేడు అత్యంత భీకరంగా వుందని టాస్ విలేకరి వర్ణించాడు.

హనోయ్‌విద్యుత్ కేంద్రాన్ని ధ్వంసంచేసి లక్షిలాది ప్రజలుండే హనోయ్‌నగరానికి విద్యుత్ లేకుండా చేయాలనేది అమెరికా దాడుల లక్ష్యంగా కన్పిస్తున్నదని, టాస్ కథనం.

పొగాకు ఫ్యాక్టరీ, మెకానికల్ వర్క్స్, ఆహార పరిశోధన సంస్థలపై అమెరికా విమానాలు బాంబులు వేశాయని హంగారీ వార్తా సంస్థ తెలిపింది.

మధ్యాహ్నం నుంచి జరిగిన అమెరికా విమాన దాడులు అతి తీవ్ర మయినవనీ, నివాస పౌర్ల బాంబులు వినియోగించబడినవనీ ఆ వార్తా సంస్థ ప్రకటించింది.

హంగరీ రాయబార కార్యాలయానికి 200 మీటర్లు దూరంలోవున్న కొరియా దౌత్య సిబ్బంది నివాస భవనంమీద అమెరికా విమానం రాకెట్ వేసిన పలితంగా ఒకరు మరణించారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

సోవియట్ రాయబారి నివాసగృహం పరుకగల 50 మీటర్ల దూరంలో ఒక అమెరికన్ ఫైటర్ విమానం మధ్యాహ్నం కూలింది.

కొత్త నేరం

యుద్ధ విరమణ మండలంలోనికి అమెరికా, సైగాన్ సైన్యాలు ప్రవేశించడం నిరోధిస్తే నేరమని హో చి మిన్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా ఈ రోజు విమర్శించింది.

అమెరికా చర్య, ఉత్తర వియత్నాంపొగోశక నమగ్రతకు, రక్షణకు ప్రమాదం తెచ్చిపెడుతుందని తెలిపింది.

యుద్ధ విరమణ మండలాలలోనికి అమెరికా సైన్యాల ప్రవేశం కేవలం రక్షణకోసం తీసుకున్న చర్య అని అమెరికా రక్షణశాఖ ప్రకటించింది.

యుద్ధ విరమణ ప్రకారం దక్షిణంగా ఉత్తర వియత్నాం ప్రభుత్వం సైన్యాను మోహరించుకున్న దృష్ట్యాతీ చర్యలు తైరోన్నామని అన్నది.

యుద్ధ విరమణ మండలంలోని దక్షిణ ప్రాంతాన్ని కే ద్రంగాచేసుకొని ఉత్తరవియత్నాం దక్షవియత్నాం ఉత్తర రాష్ట్రాల్లోనికి తమ సైనిక స్థావరాలపై దాడులు చేస్తున్నవని అమెరికా ఆరోపించింది. ఈ ప్రాంతంలోని 10 వేలమంది పౌరుల్ని ఖాళీ చేయిస్తామని అమెరికా అధికారి అన్నారు.

ఉత్తరవియత్నాం దక్షిణ ప్రాంతాలపై అమెరికా విమానాలు ఈరోజు 116 దఫాలు దాడులుచేసి, 7ఫిరంగి కేంద్రాలను ధ్వంసం చేశాయని అమెరికా సైనికాధికారి ప్రకటించారు.

శాంతికై రెడ్‌క్రాస్ విజ్ఞప్తి

వియత్నాం అంతటా అన్నిరకాల పోరాటాన్ని నిలిపివేయాలని అత్యున్నత అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ ముగ్గురు అధ్యక్షులూ ఈ రోజు పిలుపు యిచ్చారు.

వియత్నాం పౌరులు కష్టాలపాలవకుండా కాపాడటానికి యుద్ధ విరమణ అవసరమని అన్నారు.

రెడ్‌క్రాస్ సంస్థ మానవకారుణ్యార్థంతో సాగించే పనులను ఏపక్షమూ అడ్డుకూడదనీ, ఏపక్షమూ పౌరప్రాంతాలపై విమానదాడులూగాని, తదితర దాడులుగాని జరపరాదనీ కోరారు.

యుద్ధ వర్గాల సౌకర్యాలకు స్వస్తి

—రాష్ట్ర ప్రభుత్వ చర్య

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మే 20

రాష్ట్ర ప్రభుత్వం పౌరుపేరుతో సాంఘిక సంక్షేమ కార్యక్రమానికి పెట్టిన కోతవల్ల హరిజనులకు ఇళ్ళస్థలాలు, స్కాలర్ షిప్పులు, వృద్ధాప్యపు పింఛన్లు మున్నగు ప్రజోపయోగ కార్యక్రమాలకు పెద్ద దెబ్బ తగలకలదని తెలుస్తున్నది.

సాంఘిక సంక్షేమశాఖ వ్యయాన్ని ఈ ఏడాది బాదాపు 50 లక్షలు తగ్గిస్తున్నారు. హరిజనులకు ఇళ్ళస్థలాలకోసం కేటాయించిన మొత్తంలో 15 లక్షలు, స్కాలర్ షిప్పులకుకేటాయించిన మొత్తంలో 12 లక్షలు, వృద్ధాప్యపు పింఛన్లను కేటాయించిన మొత్తంలో 10 లక్షలు తగ్గించారు.

సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న 25 మంది ఉద్యోగులకు ఉద్వాసన నోటీసులు జారీ చేశారు.

ఆహార ధాన్యాల రవాణాపై ఆంక్షలు

రద్దుచేయాలని కేరళ ప్రభుత్వానికి ముస్లింలీగ్ విన్నపం

కాలికట్, మే 18

రాష్ట్రంలో ఆహార ధాన్యాల రవాణాపై వున్న ఆంక్షలన్నింటినీ తక్షణం తొలగించాలని కేరళ రాష్ట్ర ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని ముస్లింలీగ్ రాష్ట్ర కౌన్సిల్ కోరింది.

దాన్యం అధికంగా పండే వాల్టాట్‌పల్లి సరిహద్దులలోని చెక్‌పోస్టులను రద్దుచేయటం ఆహ్వానించతగిన చర్యఅని అయితే బియ్యం రవాణా పైనున్న ఇతర ఆంక్షలు కొనసాగుతున్నాయనీ ఇందువల్ల చెక్‌పోస్టుల రద్దువల్ల కలిగే సౌకర్యాలను అనేకమంది పొందలేక పోతున్నారనీ, అందువల్ల అన్ని ఆంక్షలను రద్దుచేయాలని ముస్లింలీగ్ రాష్ట్ర సమితి తీర్మానాన్ని ఆమోదించింది.

(ప్రస్తుతం ఊటీలో వున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 22 కి రాష్ట్ర రాజధాని చేరుకుంటారు.

చైనా పరిణామాలు

హైలుంగ్ కియాంగ్ నగరం మావో వ్యతిరేకుల వశం

300 మంది ప్రజల మరణం

టోక్యో, మే 20

ప్రాంతీయ సైనికతిర్వాతులతో హైలుంగ్ కియాంగ్ ముఖ్యమంత్రి ఆ అధికారిని తీవ్రంగా మందలించారు.

హైలుంగ్ కియాంగ్ పట్టణం "అభివృద్ధి నిరోధకుల" వశమైనట్లు నేడు పెకింగ్ ప్రకటించినట్లు జపాన్ విలేకరులు తెలుపు తున్నారు. రక్త పాతంగూడా జరిగిందని తెలియ జేస్తున్నారు.

జపన్ నగరంలో మే 13 వ తేదీనుండి జరుగుతున్న రక్తపాతంలో 300 మందికి పైగా ప్రజలు ప్రాణాలను కోల్పోయారని జపాను విలేకరులు నేడు తెలియజేశారు.

ఉత్తర మంచూరియాలోని హార్బిన్ మహానగరాన్ని చీ హా సీ పట్టణంతోనూ, ఉత్తర చైనాలోని జెచియాన్ పట్టణంతోనూ జరుగుతున్న ఘర్షణల్లో నష్టాలు అధికంగా జరిగినట్లు వార్తలందుతున్నాయి.

చీహాసీలో మరణించినవారి సంఖ్యగాని, గాయపడినవారి సంఖ్యగాని ఇవ్వలేదు. తప్పిపోయిన వారిని, గాయపడిన వారిని లెక్కించలేదని మాత్రమే జపాన్ విలేకరులు రాశారు.

పెకింగ్, హార్బిన్‌లనుండి వచ్చిన 1000 మందికి పైగా రెడ్‌గార్డులతో సహా అభివృద్ధి నిరోధక శక్తులు బృందాలు వచ్చాయని వారిని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

మే 15 వ తేదీన చీహాసీలో మావో అనుకూల వర్గానికి చెందిన వారిని సైనికులు "అభివృద్ధి నిరోధక శక్తులు" బహిరంగపర్చినట్లు ఎమెరిషియల్ విలేకరి పెకింగ్‌లోని గోడ పత్రికల నుండి ఉటంకించారు.

ఇటీవల ఆ పట్టణాన్ని సందర్శించిన పెకింగ్ ప్రతినిధి వర్గం తయారుచేసిన గోడ పత్రికను ఆయన ఉటంకించారు. అందులో ఇలా వుంది.

మే 14 వ తేదీన 60 వేల మంది మావో అనుకూల వర్గం సభజరుపుతుండగా హైలుంగ్ కియాంగ్ డిప్యూటీ కమాండర్ నాయకత్వాన 1 లక్ష 20 వేల మందికి పైగ

రేడియో

సోమవారం — మే 22
శక 1889 ★ జ్యేష్ఠ 1

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం- సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని, 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 బజారు ధరలు; 6.55 విరామ సంగీతం; 7.00 తె. వా: 7.15 హైదరాబాద్ వలె; 7.30 సంస్కృత పాఠము (హె. రిలే); 7.45 సంగీత శిక్షణ (జానియర్లకు); 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 హైదరాబాద్ వలె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతం; 1.30 ఆం వా: 1.40 హిం. వా: 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 లలిత సంగీతం - పద్యపఠనం; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందం; 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 పంట పసలు 7.00 తె. వా; 7.15 గాంధీజీ ఆత్మకథ పఠనము; 7.30 హైదరాబాద్ వలె. 7.45 లయ, విన్యాసం: 8.00 ఉస్తాద్ నిస్సార్ హుస్సేన్‌ఖాన్; 8.30 ధి. రిలే, 8.45 సుబద్ధ సంగీత్: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 అన్నపూర్ణ - నాటిక; 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం-మంగళ ధ్వని - కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 వాద్య గోష్ఠి; 7.00 తె. వా; 7.15 తాళవాద్య కచేరీ; 7.30 సంస్కృత పాఠము; 7.45 శాస్త్రీయ సంగీత్; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 ఎస్. మీనాక్షి - వయొలిన్; 9.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 పాకాల సావిత్రీదేవి: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, ఎస్. మీనాక్షి వయొలిన్; ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం - ఆర్. కనకవల్లి; 5.50 పద్యపఠనం - ఎమ్. వి. రత్నం; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా; 6.15 ప్రాం. వా - (ఉర్దూ) (హైదరాబాద్ కడపటి మార్కెట్ మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యాపకాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 ఆత్మకథ: మహాత్ముని స్త్రీయివర్గిత పఠనము; 7.30 ఏకాశతరంగిణి గోష్ఠి; 7.45 చిత్రసీమ; 8.30 ధి. రిలే, 8.40 పాకాల సావిత్రీదేవి; 9.00 ఆం. వా. 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 నాటిక (వి. రిలే); 10.00 మద్రాస్ వలె; 10.30 ఆం. వా; 10.35 హిం. వా; 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)
సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రం
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

హైద్రాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 సుబద్ధ సంగీత్; 2.10 ఉ. వా: 2.20 సుగంధంగీత్; 2.30 బద్యోంకేలియే: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 కన్నడ శ్రోతలకు: 8.30 సుగదాహిగీత్; 9.00 సుబద్ధ సంగీత్; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానము; 6.40 ఆం. వా; 6.45 సు. ఎ. వలె; 7.00 తె. వా; 7.15 ఇత్కైంగణం; 7.30 సు. ఎ. వలె; 8.00 ఆం. వా: 8.15 సు. ఎ. వలె,

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ శెయిడిగీత్; 1.00 ఆంగ్లం; 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.30 నుండి 6.45 వరకు 60.93 మీటర్లపై గూడా

సాయంత్రం: 5.30 ఆంగ్లం; 6.00 ఆం. వా; 6.15 ప్రాంతీయ శెయిడిగీత్; 6.15 విరామ సంగీతం; 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు: వాణిజ్య వార్తలు, కార్యక్రమ వివరణ; 6.45 సు. ఎ. వలె: 7.00 తె. వా; 7.15 చిత్ర గానం; 7.30 గీతమాలిక; 8.00 ఆంగ్లం; 8.15 వాద్య సంగీతం; 8.30 ధి. రిలే; 8.45 వాద్య సంగీతం: వీణ. గోటు వాద్యం; 9.00 ఆం. వా; 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 అన్నపూర్ణ - నాటిక; 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన, జన గణ మన ప్రసార సమాప్తి.

వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, మే 20

విజయవాడ రీజినల్ అసిస్టెంటు మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన ఉత్పత్తి వారులనుండి కొనుగోలుచేసిన 19-5-1967 నాటి బోకుధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు.)

	క్రొత్తవి	
ధాన్యం	75 కి.	100 కి
నంబర్లు: విజయవాడ	రు. 37.13	49.50
" కాకినాడ	37.13	47.50
" చిత్తూరు	—	—
అక్కుర్రు: విజయవాడ	31.13	41.50
" తాడేపల్లిగూడెం	31.13	41.50
" కాకినాడ	31.13	41.50
" ఆముదాల వలస	—	—
సన్న కృష్ణకాటుకలు:		
తాడేపల్లిగూడెం	34.13	45.50
సన్నాలు: ఆముదాలవలస	—	—
మొలకొలువులు నెల్లూరు	37.13	49.50
మిల్లు బియ్యం		100 కి
నెంబర్లు: విజయవాడ	కొత్తవి	78.02
" కాకినాడ	"	78.02
అక్కుర్రు: విజయవాడ	కొత్తవి	65.32
" తాడేపల్లి గూడెం	"	65.32
" కాకినాడ	"	65.32
" ఆముదాల వలస		—
సన్న కృష్ణకాటుకలు:		
" తాడేపల్లి గూడెం		71.93
నంబర్లు: చిత్తూరు		—
సన్నాలు: ఆముదాలవలస		—
మొలకొలువులు: నెల్లూరు		78.02
పరుశనగ		
కాయలు విజయవాడ		126.08
" నంద్యాల		—
" ఆదోని		170.00
" విజయనగరం		142.50
పప్పు విజయవాడ		206.00
" నంద్యాల		—
" ఆదోని		212.00
" విజయనగరం		221.33
నూనె విజయవాడ		442.40
" నంద్యాల		—
" ఆదోని		430.00
" విజయనగరం		451.12
అపరాలు		
కందులు: విజయవాడ		112.00
" గుంటూరు		112.00
" ఆముదాలవలస		—
మినుములు: విజయవాడ		153.00
" గుంటూరు		163.00
" ఆముదాలవలస		133.00
" విశాఖపట్నం		—
పెసలు విజయవాడ		130.00
" గుంటూరు		130.00
శనగలు: విజయవాడ		123.00
		150.00
జొన్నలు		
అనంతపురం తెల్లవి		53.50
నంద్యాల పప్పవి		—
చింతపండు		
హిందూపురం: 1 వ రకం		280.00
2 వ రకం		250.00
చిత్తూరు:		300.00
బంగారెడ్డిగూడెంలో		150.00
సుదనపల్లి		255.00
బెల్లం		
తునిలో 1 వ రకం		160.00
" 3 వ రకం		130.00
హిందూపురంలో 1 వ రకం		160.00
" 3 వ రకం		130.00
చిత్తూరులో 1 వ రకం		149.00
" 3 వ రకం		117.50
అనకాపల్లిలో 1 వ రకం		156.00
" 3 వ రకం		133.50
తాడేపల్లిగూడెం 1 వ రకం		140.00
2 వ రకం		110.00
జీడిపప్పు		
వేటపాలెం అమెరికన్ రకం		863.09
" దేశవాళి		836.36
" బద్దలు		772.72
" మిక్కలు		636.36
మిర్చి		
జి. 2. ఒకటవ రకం గుంటూరు		320.00
జి. రెండు రకం "		310.00
జి. వ2 రకం 2. వర్క		—
నెయ్యి		
	వల్లూరు	దేశవాళి
ఒంగోలులో	900.02	910.00
గుంటూరు	910.00	920.0
కొబ్బరికాయలు		
(వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి
విజయవాడ:	360.00	—
రాజమండ్రి		—
పాలకొల్లు:	360.00	380.00
పసుపు		
దుగ్గిరాలలో: కొమ్ములు		123.75
" కాస్పూరు		—
" దుంపలు		120.00
కడపలో: కొమ్ములు		140.00
" దుంపలు		135.00
జనపనార		
విజయనగరం: మొదటిరకం		101.81
రెండవరకం		96.45
మూడవరకం		87.03
ఆముదాలవలసలో:		
మొదటిరకం		100.66
రెండవరకం		90.00
మూడవరకం		80.00

వర్విక్ పైర్ క్రికెట్ పోటీలు

భారత జట్టు నిరుత్సాహం

ఎడ్గాబాస్టన్, మే 20

నిన్న ఉదయంనుంచి కుంటపోతగా వర్షం కురియడంవల్ల భారత క్రికెట్ జట్టుకు వర్విక్ పైర్ జట్టుకు మధ్య ఆట జరగలేదు. రెండు జట్లు, ముఖ్యంగా భారత జట్టు పూర్తిగా నిరుత్సాహంలో మునిగిపోయింది.

ఇంకొక బహుమతులలో ఆట ప్రారంభిస్తారనగా, ఈ రోజు ఆట ఆనందవనని అధికారయుతంగా ప్రకటన వెలువడింది.

ఈ ప్రకటనకు హర్షం వెలిబుచ్చుతున్నట్టుగా వర్షం ఇంకా ఎక్కువగా కురియడం ప్రారంభించింది.

మొన్నటి రోజు ఆటజరిగినే సమయానికి భారతజట్టు నాలుగు వికెట్ల నష్టానికి 177 పరుగులు తీసింది. బోర్డే 84 పరుగులుచేసిఅవుట్ కాలేదు, హనుమంత్‌సింగ్ 33 పరుగులుచేసి అవుటు కాలేదు.

మొదటిరోజు ఆటకు అంతరాయం కలిగింది. మొత్తం మూడురోజుల ఆటలో నాల్గు గంటలు మాత్రమే ఆటసాగింది. వర్విక్ షైర్ జట్టు బ్యాట్ పుచ్చుకునే అవసరంలేక పోయింది.

భారతీయ క్రికెట్‌జట్టు బాగా నిరుత్సాహపడిపోయింది. వీరు మంచి స్పిన్ బౌలర్లు.

జాతీయ చదరంగం పోటీలు

పూనా, మే 20

ఇక్కడ జరుగుతున్న జాతీయ చదరంగం 'బి' నేషనల్ పోటీలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన నసీర్ అలీ అయిదవ రౌండ్‌లో బాలేను ఓడించి ప్రథమ స్థానంలోకి వచ్చాడు.

పోటీ పరిణామాలు: నాలుగవరౌండ్ గేమ్ పొందినవారు: విరేన్‌దాస్, సెబాస్టియన్, బాలే, గాలిబ్ (సమానం) హసన్-బెనర్జీ, కుటు బరావు, గిల్ బర్డ్. వి. వి. శాస్త్రి సి. కామేశ్వరరావు.

అయిదవరౌండు: నసీర్‌అలీ - బాలే, హసన్ (సమానం). కామేశ్వరరావు, రాజారావు. విశ్వపతి, బెనర్జీ. అయిదవ రౌండ్ ఆటకు ముందు ఆటగాళ్ళు సుబ్బరత్నం, రామరత్నం, హైదరాబాద్ ఆటగాడు హసన్, వి. పి. మెయిస్కర్ (సాంగ్లీ) అలీబాలేతోపాటు ప్రథమశ్రేణిలో వున్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వేచే బ్రహ్మానందరెడ్డి ట్రోఫీ కైవసం

హైదరాబాద్, మే 20

ఇక్కడ ప్రదర్శనంగా నిర్వహించబడిన బ్రహ్మానందరెడ్డి ట్రోఫీ ఫుట్‌బాల్ ఫైనల్‌లో, సౌత్ సెంట్రల్ రైల్వే, సెంట్రల్ పోలీసు టెన్నును 2-1 గోల్స్ తేడాతో ఓడించి మొదటిసారిగా ట్రోఫీని కైవశంచేసుకుంది.

మొదటిసారి రెండు జట్లు వారు చాలా పోటీగా ఆడారు. రైల్వేజట్టు అదృష్ట వశాత్తు గెలిచింది. అదైనా, ప్రథమంలో అనేక అవకాశాలనుసౌత్ సెంట్రల్‌జట్టు ఉపయోగించుకోలేక పోయింది. మూడవ నిముషంలో రైల్వే జట్టులోని, జానికిరామ్ అత్యంత క్రీడా నైపుణ్యంతో ఒక గోల్ చేశాడు. ఇరవై అనేక సార్లు ఎన్నో షాట్లు గురిగా గోల్ కేసి కొట్టాడు, కాని మిగతా ఆటగాళ్ళు వాటిని సరిగా అందుకోలేదు, ఆట విరామం తర్వాత 25 నిమిషాల అనంతరం అహమ్మద్ హుస్సేన్ ఒక గోల్ చేశాడు. అప్పుడు రెండుజట్లసమ్య స్కోరు 1-1.

ఆట ఇక రెండు నిమిషాలలో ముగుస్తుందనగా ఇషాక్ ఒక గోల్ చేసి రైల్వేజట్టుకు విజయం చేకూర్చాడు.

అతిత్వరలో!
సూపర్ టూరు — లక్ష్మీపిక్చర్స్ పాలెస్
విజయవాడ — శేషమహాల్
అక్కజూపిలిస్తే
సౌండ్ కాపీలేన
ఈస్ట్‌మన్ కలర్
సంగీతం R.D.బర్మన్
దర్శకత్వం ఇస్మాయిల్ మెర్చెంట్

పేరు మార్పు

విజయవాడ డి. ఇ. టి. ఆఫీసులో టైప్ స్కేల్‌క్లర్క్‌గా పని చేస్తున్న సత్యనేటి శేషుదాస్ దేనియల్ అనబడే నేను యిక నుంచి సత్యనేటి శ్రీ కాంత్‌గా వ్యవహరిందెదనని తెలియపరచదగినవాడ.

కనబడుటలేదు

పై ఫోటో నర్సాపురం వాస్తవ్యుడు పూనరపువెంకటలక్ష్మి బలపతిరావు, వయస్సు 31 సం॥ లు, దామనధాయ, ఎత్తు 5 అడుగుల 4 అంగుళాలు, మతి స్థిమితం లేదు. తాడేపల్లి గూడెంలో వైద్యం చేయించుకుంటున్నాడు. 1-5-67 సోమవారం నుంచి కనబడుటలేదు. ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియ చేసిన మంచి బహుమతి ఇవ్వగలం.

ఇట్లు
పాలోలు పాపారావు
తాడేపల్లిగూడెం, ఫోను నెం. 92
పశ్చిమ గోదావరిజిల్లా